# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 28, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు




## నేడు వేములవాడలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

**వేములవాడ, ప్రభాతవార్త:** నేడు వేములవాడలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో వస్తున్న మంత్రి ఉదయం 8గంటలకు నాంపల్లి లక్ష్మినరసింహ స్వామిని దర్శించుకుంటారు. కొడిముంజ గ్రామంలో రేణుకాదేవి ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 10 గంటలకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని, 11 గంటలకు మహాశివరాత్రి జాతర సమీక్ష సమావేశంలో పాల్గొంటారు.




# ప్రజలకు కరువైన వైద్యం

2 లో..

- రోగులకు అందుబాటులోకి రాని వైద్య సేవలు
- ప్రారంభించుకోని, మూసిఉన్న దవాఖానాలు
- అసంపూర్తిగా నిర్మాణం పనులు
- నాలుగు దవాఖానాలు ప్రారంభమైనా ఫలితం శూన్యం
- వైద్య సేవలందేలా చర్యలు తీసుకోవాలంటున్న రోగులు
- కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక దృష్టిసారించాలంటున్న ప్రజలు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైనా సేవలందించేందుకు తెలంగాణ ప్రభుత్వం పల్లె దవాఖానాలను అందుబాటులోకి తీసుకోచ్చింది. జబ్బు పడ్డ ప్రతి రోగికి అందుబాటులో వైద్య సేవలు అందించేలా క్లస్టర్ వైజ్‌గా పల్లె దవాఖానాల నిర్మాణానికి నిధులను కేటాయించింది. వైద్యం అందక ఒక్కరూ కూడా ఇబ్బందులు పడవద్దనే లక్ష్యంతో పల్లెదవాఖానాలోనే సకల సౌకర్యాలు కల్పించడంతో పాటు వైద్య సిబ్బందిని, ఎంబీబీఎస్ వైద్యుని సైతం ప్రభుత్వం నియమించింది.

## కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే రాజకీయ సన్యాసానికి సిద్ధమా?



2 లో..

- నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా
- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బండి సంజయ్ కుమార్ సవాల్
- ప్రజాహిత యాత్రను అడ్డుకోవాలనుకుంటే ఖబడ్దార్
- ఎంపి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం జరుగుతున్న ప్రజాహిత యాత్రకు అడగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ అరాచకాలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో మలిదశ ప్రజాహిత యాత్ర రెండోవ రోజు బొమ్మెనపల్లిలో ప్రారంభమై రాములపల్లెలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా హుస్నాబాద్‌లో కాంగ్రెస్ మూకలు బీజేపీ ఫ్లెక్సీలు చింపివేస్తూ, బండి సంజయ్ దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తున్న విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు.

## అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి




2లో...

- తప్పులకు ఆస్కారం ఇవ్వకండి
- పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో సెక్టర్ ఆఫీసర్స్ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.

## మహాశివరాత్రి జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

2 లో..

- ప్రతి 100 మీటర్లకు మంచి నీటి సౌకర్యం కల్పించాలి
- జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**వేములవాడ, ప్రభాతవార్త:** మహాశివరాత్రి జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం జాతర ఏర్పాట్లను ఎస్పీ ఆలయ అధికారులతో కలిసి పరిశీలించారు.



# కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే రాజకీయ సన్యాసానికి సిద్ధమా?





మొదటి పేజి తురువాయి..

అలాగే పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు, ప్రజాహిత యాత్రను కాంగ్రెస్ అడ్డుకోనేందుకు చేస్తున్న యత్రాలను మీడియా ప్రసాత్వవించడంతో బండి సంజయ్ తీవ్రంగా స్పందించి, మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాహిత యాత్రను ప్రశాంతంగా కొనసాగిస్తున్నామని, మేం చేసిన అభివృద్ధి, మోడీ ప్రభుత్వం చేసిన పనులను, కేంద్రం ఈ నియోజకవర్గానికి వెచ్చించిన నిధులను వివరిస్తూ ప్రజాహిత యాత్రను కొనసాగిస్తున్నామని తెలిపారు. కానీ ఇక్కడున్న మంత్రి ప్రతిసారి హల్‌చల్ చేయాలని చూస్తున్నాడని, ప్రతిదాంట్లో ఇన్ వాల్వ్ అవుతున్నాడని, నాకో డౌట్ వస్తుందని, గతంలో రేవంత్ రెడ్డి పీపీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆయనను వ్యతిరేకించారని, ఇప్పుడు సీఎంగా ఉన్నందున ప్రజాలను రెచ్చగొడుతూ ఇట్లాంటి పనులు చేస్తున్నడమే అనుమానం వస్తుందని, రేవంతన్నా జాగ్రత్తగా ఉండు అని సూచించారు. రాముడు అయోధ్యలోనే పుట్టారని చరిత్ర చెబుతోందని, సాక్షాత్తు సుప్రీం కోర్టు తీర్ప ఇచ్చిందని, అయినా ఆధారాల్లేందని వితండ వాదం చేస్తున్న వాళ్లను నేనడుగుతున్న మీరు మీ అమ్మకే పుట్టారనడానికి ఆధారాలేంది, అట్లాగే నేను కూడా మా అమ్మకే పుట్టాననడానికి ఆధరాలేంది, అక్కడున్న నర్స్, డాక్టర్లు చెబితేనే కదా తెలిసేది, నేను నిన్న కూడా అదే చెప్పిన అని, అందులో తప్పేముందని, అయినా మీరు మా రాముడిని కించపరిస్తే మేం ఎందుకు భరించాలని, ఎవరైతే రాముడి జన్మస్థలాన్ని, పుట్టుకను ప్రశ్నించే వాళ్లను చెప్పుతో కొట్టండి, అంతే తప్ప మమ్ముల్ని డిస్ట్రబ్ చేయాలనుకుంటే ఎట్లా అని, రాముడిని కించపర్చినందుకు, అయోధ్య అక్షింతలను కించపర్చినందుకు మిమ్ముల్ని జనం ఛీతక్కరించుకుంటున్నారని, అయినా మీరు మారకపోతే మీకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. నేను మంత్రికి సవాల్ చేస్తున్నానని, నేను కరీంనగర్‌కు ఏం చేశానో, కేంద్రం ఏమిచ్చిందనే అంశంపై ఎన్నికల్లోకి వెళుతున్నానని, రాముడి నినాదంతోనే జనంలోకి వెళుతున్నానని, రాముడు అయోధ్యలో పుట్టారనే వాళ్లకు ఇదే సమాధానంతో ఎన్నికల్లోకి వెళుతున్నానని, మీకు దమ్ముంటే మాకు వ్యతిరేకంగా నినాదంతో, మీ విధానాలతో మీ అభ్యర్థిని నిలబెట్టండని, నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని, మళ్లీ రాజకీయాల్లోకి రాను అని, మీ అభ్యర్థి ఓడిపోతే మీరు శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకుంటావా, నా సవాల్‌కు సిద్ధమా, దమ్ముంటే నా సవాల్‌ను అంగీకరించాలని సవాల్ విసిరారు.

# అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి

మొదటి పేజి తురువాయి..



మంగళవారం కలెక్టర్ ఆడిటోరియంలో ఎన్నికలు విధులు నిర్వర్తించే సెక్టార్ ఆఫీసర్స్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో కిందిస్థాయి సిబ్బందితో కలిసి చక్కగా పని చేయాలని పేర్కొన్నారు. సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి లోటుపాటు లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అధికారులు దృష్టికి, తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సొంత నిర్ణయాలు తీసుకోవద్దని తెలిపారు. ఎలాంటి తప్పులు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల నియమావళి ప్రకారం పనిచేయాలని, ఎవరు కూడా నిర్లక్ష్యంగా ఉండవద్దని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని, వృద్ధుల కోసం పోలింగ్ కేంద్రానికి ఒక వీల్ చైర్‌ను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించారని, అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం పని చేయాలని సూచించారు. పోలింగ్ సామాగ్రిని చెక్ చేసుకుని తీసుకెళ్లాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై సెక్టార్ ఆఫీసర్స్‌కు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ శిక్షణలో కరీంనగర్, మానకొండూరు, హుజురాబాద్, చొప్పదండి నియోజకవర్గాలకు చెందిన సెక్టార్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఎన్నికల విధుల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, ఎన్నికల మెటీరియల్ నోడల్ ఆఫీసర్ మాధవి, డిస్టికన లెవెల్ మాస్టర్ ట్రైనర్ కనకయ్య, ఎంఈఓ మధుసూదనా చారి, ట్రైనర్లు తిరుపతిరెడ్డి, రజనీష్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పరశురాములు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు కరువైనవైద్యం

మొదటి పేజి తురువాయి..

కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల,పాలకుల అలసత్వంతో పల్లెదవాఖానాలు రోగులకు అందుబాటులోకి రాకుండా అందనీ ద్రాక్షగా నిలిచాయి. రోగులకు వైద్య సేవలందక మంచం పట్టినట్లు, పల్లె దవాఖానాలు సైతం రోగులకు వైద్య సేలందించక జబ్బు పడ్డట్టుగా పడిఉన్నాయి. ఫిబ్రవరి 1 వరకు గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవికాలం ముగియడంతో, పల్లెదవాఖానాల పై శిలాఫలాకాల మీదు తమ పేర్లు ఉండేలా, నిర్మాణం పనులు పూర్తిగా కాకుండానే ప్రారంభించుకున్నారు. ప్రారంభం రోజు తెరుచుకున్న పల్లెదవాఖానాలు ఇప్పటి వరకు తిరిగి తెరుచుకోలేదు. అయితే నిర్మాణం పనులు పూర్తి చేయడంతో పాటు రోగులకు అందుబాటులోకి తీసుకవచ్చేలా చర్యలు తీసుకోవాల్సిన వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు నిద్రమత్తులో మునిగిపోయారు. వారి నిర్లక్ష్యం కాస్తా రోగులకు శాపంగా పరిణమించింది. కోనరావుపేట మండలంలో ఎనిమిది హెల్త్ సబ్ సెంటర్లు ఉండగా, అందులో ధర్మారం, నిమ్మపల్లి, నిజామాబాద్ గ్రామాల్లో వైద్య సేవలందుతున్నాయి. అయితే ప్రభుత్వం మండలంలో ఐదు పల్లెదవాఖానాల నిర్మాణానికి నిధులను కేటాయించింది. రూ.20 లక్షల నిధులతో కోనరావుపేట మండల కేంద్రంతో పాటు వట్టిమల్ల, మామిడిపల్లి, సుద్దాల గ్రామాల్లో పల్లెదవాఖానాలను నిర్మాణాలు చేపట్టింది. కొలనూర్ గ్రామంలో నిర్మాణం పనులు తుదిదశకు చేరుకున్నాయి. కాగా పనులు దక్కించుకున్న సదురు కాంట్రాక్టర్లు బిల్లులు రావడం లేదనీ, అసంపూర్తిగా నిర్మాణం పనులు పూర్తి చేశారు. కరెంట్ ఫీటింగ్ చేయకుండా, మరుగుదొడ్లు, మెట్ల వెంట డ్రిలింగ్‌లు, స్టేఫిక్ ట్యాంక్‌లు, వాటర్ ట్యాంక్, ప్యాన్‌లు, మిషన్ భగరీథ కనెక్షన్, ల్యాబ్ నిర్వహణ కోసం ప్రత్యేక అమరలు, వాష్‌బేషిన్‌లు నిర్మాణాలు చేపట్టలేదు. కాగా చెక్ లిస్ట్ ప్రకారం దవాఖానాల్లో పనులుంటేనే తమ అధీనంలోకి తీసుకుంటామని వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. కాంట్రాక్టర్లు మాత్రం కేటాయించిన నిధుల వరకు పనులు పూర్తి చేశామని,



మిగితా పనుల కోసం మరిన్ని నిధులు కేటాయిస్తేనే, సంపూర్ణంగా పనులు పూర్తి చేస్తామని చెబుతున్నారు. ప్రభుత్వ లక్ష్యం గొప్పగా ఉన్నప్పటికి, కాంట్రాక్టర్ల ఇష్టార్యాంగా పనులు, పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో పల్లెదవాఖానాలు మాత్రం రోగులకు అందుబాటులోకి రాకుండా దూరంగా ఉంటున్నాయి. ఇప్పటికైనా పల్లెదవాఖానాలు అందుబాటులోకి తీసుకవచ్చి, రోగులకు మెరుగైనా వైద్య సేవలందించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. దీని పై కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మండల వైద్యాధికారి వేణుకుమార్ యాదవ్‌ను వివరణ కోరగా,కాంట్రాక్టర్లు పూర్తి స్థాయిలో నిర్మాణం పనులు చేపట్టలేదు. చెక్ లిస్ట్ ప్రకారం నిర్మాణం పనులు పూర్తి చేస్తేనే, తమ ఆధీనంలోకి తీసుకోని, వైద్యసేలందించేందుకు సాధ్యం అవుతుందన్నారు. పూర్తి స్థాయిలో నిర్మాణం పనులు పూర్తి అయిన వెంటనే ప్రజలకు మెరుగైనా వైద్య సేలందించేందుకు వైద్య సిబ్బందితో సిద్ధంగా ఉన్నామన్నారు. కొలనూర్‌లో మాత్రం నిర్మాణం తుదిదశకు చేరుకుందన్నారు.

# మహాశివరాత్రి జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజి తురువాయి..



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతర నిర్వహణకు ప్రణాళిక ప్రకారం నిర్దేశించుకున్న సమయానికి పూర్తి చేయాలని అన్నారు. మార్చి 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించుకునేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి జాతర విజయవంతం చేయాలని అన్నారు. మూడు షిఫ్ట్‌లలో పారిశుద్ధ్య కార్మికులను నియమించి, ఆలయ ప్రాంగణం, జాతర పరిసరాలలో పారిశుద్ధ్యం లేకుండా చూడాలని అన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎక్కువగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి 100 మీటర్లకు తాగునీరు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ శివరాత్రి జాతరకు భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. భక్తులు ఎలాంటి ఆందోళన చెందకుండా రాజన్న దర్శనం ముగించుకొని వెళ్లేలా బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణకు జెసిబి, టోయింగ్ వాహనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్ర చారి, సిఐ కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కుమార్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వాడివేడిగా జిల్లా పరిషత్ సమావేశం

**అధికారులపై మండిపడ్డ కోరుట్ల ఎమ్మెల్యే వైద్యులు సంజయ్‌కుమార్**


**ప్రోటోకాల్ పాటించలేదంటూ ఆగ్రహం**

**ఉపాధ్యాయులు లేక విద్యార్థుల సిలబస్ పూర్తి కావడం లేదు**

**వేసవి కాలంలో నీటి సమస్య లేకుండా చూడాలి**

**జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని ఉపాధ్యాయులు లేక పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల సిలబస్ పూర్తి కాలేదని ప్రజాప్రతినిధులు అదికారులపై ఆగ్రహం వ్యక్తం జగిత్యాల పట్టణంలోని మినీ పద్మనాయక కళ్యాణ మండపంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అధ్యక్షతన మంగళవారం జరిగిన జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు సభ్యులు అభివృద్ధి పనులు జరగడం లేదని, రోడ్డు వంతెన నిర్మాణాలు పనులు జరగడం లేదని పేర్కొన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే వైద్యులు సంజయ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక పాఠశాలలో పదవ తరగతి సిలబస్ 20 శాతం పూర్తయిందని విద్యార్థులు పరీక్షలు ఎలా రాస్తారని విద్యాశాఖ అధికారిపై మండిపడ్డారు. ఏదైనా విషయంలో ఉంటే ఉన్నత అధికారులకు తెలుపాలని తెలుపకపోవడంతో విద్యార్థులు ఫెయిల్ అయితే వారి భవిష్యత్తు ఏమిటని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ భాషా మాట్లాడుతూ జిల్లాలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఏదైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని మళ్లచ్చే జెడ్పి సమావేశంలో ఈరోజు ప్రస్తావించిన సమస్యలను పూర్తిగా పరిష్కరించి వాటి నివేదికలను నాకు అందజేయాలని పేర్కొన్నారు. జెడ్పి చైర్మన్ దావ వసంత మాట్లాడుతూ జిల్లాలో ప్రోటోకాల్ విషయంలో అనేకమంది సభ్యులు




లేవనెత్తారని అలా జరగకుండా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఏదైనా విషయం ఉంటే కలెక్టర్ తెలియజేసి సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, శాసనసభ్యులు డా.సంజయ్, జెడ్పి సిఈవో గౌతంరెడ్డి, డిప్యూటీ సీఈవో రఘువరన్, జడ్పిటిసిలు, ఎంపిపిలు జిల్లా స్థాయి వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రూ.72కోట్లతో మున్సిపల్ బడ్జెట్ ఆమోదం

### మున్సిపల్ చైర్మన్ భార్గవ్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.72.52 కోట్ల మున్సిపల్ బడ్జెట్‌కు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం నిర్వహించారు. పట్టణంలో సుమారు 22వేల ఇండ్లు, 2147 వ్యాపార భవనాలు, 1588 మిశ్రమ భవనాలు ఉన్నాయని, వీటి ద్వారా 9.33కోట్లు ఆస్తి పన్ను వసూలు అవుతుందని తెలిపారు. నాన్‌టాక్స్‌ రూపంలో 10.51 కోట్లు ఆదాయం వస్తుందని, డిపాజిట్ల ద్వారా 33లక్షల ఆదాయం సమకూరుతుందని, మొత్తంగా 20.17కోట్లు ఆదాయం వస్తున్నట్లు నివేదికలు చూపించారు. దానికి సమానంగా కూడా ఖర్చు అవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా జీతాల కోసం 9.62 కోట్లు, గ్రీనరీ నిర్వహణ కరెంట్, ఇతర చార్జీలు కింద 15.16 కోట్లు ఖర్చు అవుతుందని చూపారు. వీటితో పాటు అదనంగా ప్రతి ఏడాది 1.34 కోట్లు జనరల్ ఫండ్ ద్వారా ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కమిషనర్ మహమ్మద్ యూసుఫ్‌లు పేర్కొన్నారు. రాబోయే వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేయాలని పలువురు కౌన్సిలర్లు సూచించారు. వార్డులకు ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. కౌన్సిలర్లు, అయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కమనీయం..రమణీయం..కన్నుల పండుగ..

### -గోగువారిగూడెంలో కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ట పూజలు

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*




ఊరంతా సంబరాలతో ధార్మిక కల ఉట్టిపడేలా శోభాయమానంగా పండుగ కలను సంతరించుకుంది. ఎ ేదవం డితులు బ్రహ్మశ్రీ తాటి పాముల నరిసింహమూర్తి, పుల్లాభట్ల శివరామశర్మల అధ్వర్యంలో ఈనెల 26 నుండి 29 వరకు నిర్వహించే శ్రీ కనకదుర్గా మహాలక్ష్మి, మహాసరస్వతి, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నవగ్రహ సహిత జీవధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి వేదికైంది మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం. వేడుకల్లో భాగంగా మంగళవారం గ్రామ ప్రదక్షణ, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వరపూజ, పుణ్యావచనం, దీక్షాధారణ, అఖండ స్థాపన తదితర పూజాధికార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాముల వారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న నిర్వాహకులు, పుణ్యదంపతులు హోమగుండాల ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఆలయ కమిటి నిర్వాహకులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. కనకదుర్గా ఆలయానికి పలు గ్రామాలకు చెందిన ప్రజలు, బంధువులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. గ్రామంలో మహిళలు వేసిన కోలాటం పలువురిని ఆకట్టుకున్నాయి.



# నేడు ఇంటర్ పరీక్షలు ప్రారంభం.. నిమిషం ఆలస్యమైయితే..అనుమతించం

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 28 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీ ఏర్పాట్ల నడుమ, సిసి కెమెరాల నిఘాలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి. ఒక్క నిమిషం ఆలస్యమైయితే పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించారని ఇంటర్‌బోర్డు అధికారుల నిబంధనలు అమలు చేసిన విషయం విధితమే. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను, మొబైల్ ఫోన్లను అనుమతించబోరని పరీక్ష కేంద్రాల సిఎస్‌లు పేర్కొన్నారు. మిర్యాలగూడ పట్టణంలో 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాల, చర్చిరోడ్డులోని కెవిఎస్, వాగ్దేవి జూనియర్ కళాశాల, సాకేత(కెవిఎస్‌బాలికల) కళాశాల, సిన్సాస్ జూనియర్ కళాశాల, గౌతమి జూనియర్‌కళాశాల, సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్‌కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశారు. ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్‌సూపరింటెండెంట్‌తో పాటు ఒక డిపార్ట్‌మెంట్ ఆఫీసర్, ప్రతి 24 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున అధికారులను నియమించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, మంచినీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షలు జరిగే సమయం వరకు జిరాక్స్ కేంద్రాలను మూసివేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.



# బిసిల రిజర్వేషన్ 50 శాతానికి పెంచాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం బిసిల రిజర్వేషన్లు 50 శాతానికి పెంచాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధూళిపాల ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు 6 శాతం నుంచి 10 శాతానికి రిజర్వేషన్లు పెంచడాన్ని స్వాగతిస్తున్నామని, గిరిజనులకు పెంచిన మాదిరిగానే బిసిలకు కూడా రిజర్వేషన్ శాతం పెంచాలని, బిసిలకు ఉన్న 29శాతం రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు.

# హైకోర్టులో ఏజిపిలుగా హుజూర్‌నగర్‌వాసులు నియామకం

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*





రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన 44 మంది అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాదుల జాబితాలో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన లచ్చుమల్ల నాగేశ్వరరావు కుమారుడు లచ్చుమల్ల సందీప్‌కుమార్, దారా ప్రకాశ్ కుమార్తె హరితకిరణ్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము ఏజిపిలుగా నియామకం కావడానికి సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు, పట్టణ ప్రముఖులు, స్నేహితులు వారికి అభినందనలు తెలిపారు.

# ఘనంగా శ్రీకృష్ణ దేవాలయంలో గణపతి పూజ



*నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త*

నల్లగొండ పట్టణంలోని ఆర్టీసి కాలనీలో గల శ్రీ శ్రీకృష్ణ దేవాలయం నందు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి కాశి శివలింగం ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సుప్రభాత సేవ, కలశ తీర్థం, గో వృషభ పూజ, గణపతి పూజ, అగ్ని ప్రతిష్ట, జలాధివాసం, మంత్రపుష్పం, తీర్థ గోష్టి, సాయంకాల వేళ మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా పురోహితులు ఘనంగా నిర్వహించారు ఆలయ చైర్మన్ మారం అంజిరెడ్డి, ఆలయ ప్రధానార్చకులు బాల బ్రహ్మానంద శర్మ, కోట నాగరాజు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకానికి అర్హులైన వారందరికి ఉచిత విద్యుత్

### ..మిర్యాలగూడ డివిజన్‌లో 63శాతం అర్హులు..

### -మిర్యాలగూడ డిఈ వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

గృహ జ్యోతిపథకం మిర్యాలగూడ డివిజన్‌లో పకడ్బందీగా అమలు చేయనున్నట్లు మిర్యాలగూడ విద్యుత్ డిఈ వెంకటేశ్వర్లు తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో 13 మండలాల్లో 1,33,674 మంది విద్యుత్ గృహ వినియోగదారులు ఉన్నారని, అందులో ఆహారభద్రత రేషన్‌కార్డులు ఆధార్ నెంబర్ లింక్ చేసుకొని డివిజన్ వ్యాప్తంగా 84,220మంది(63శాతం) గృహవినియోగదారులు ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా గృహజ్యోతి పథకం కింద రేషన్ కార్డు ఉన్న వారికి నెలకు 200 యూనిట్ ఉచిత విద్యుత్ పొందనున్న వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ ఒన్‌టౌన్‌లో 25,934 మంది గృహవినియోగదారులు ఉండగా 12,729 మంది ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందనున్నారు. మిర్యాలగూడ టౌన్-2 పరిధిలో 14,760 మంది గృహ వినియోగదారులు ఉండగా 9,075 మంది గృహ వినియోగదారులు ఉచిత ప్రయోజనం పొందేందుకు అర్హులన్నారు. మిర్యాలగూడ మండలంలో 15,669 గృహ వినియోగదారులు ఉండగా 11623 మంది విని యోగదారులు ఉచిత ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. గృహలక్ష్మి పథకం ఇండ్లలో కిరాయి ఉన్న వారికి కూడా గృహజ్యోతి వర్తిస్తుందన్నారు. మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా విద్యుత్‌కు కొదవలేదని నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా నిరంతరం కొనసాగించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.






# బండి సంజయ్‌పై ఫిర్యాదు




**కథలాపూర్, ప్రభాతవార్త**

మండల కేం ద్రంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక పోలీసు స్టేషన్‌లో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌పై మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీం, పీసీసీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్యలు మాట్లాడుతూ మతం ప ఏరు సెంటిమెంట్‌ను వాడుకొని గెలిచిన మీరు గడిచిన 5ఏళ్లలో కరీంనగర్ నియోజకవర్గానికి కొత్తగా చేసింది ఏమని ప్రశ్నించారు. కరీంనగర్ ఎంపీగా గతంలో మాజీ మంత్రి పొన్న ం ప్రభాకర్ ఎంతో కష్టపడ్డారని, పార్లమెంట్‌లో తెలంగాణ కోసం కోట్లాడి పెప్పరు స్ప్రే దాడిని తట్టుకొని తెలంగాణ బిల్లు పాసు అయ్యేలా చేసిన ఘనుడని అలాంటి వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే మీరు సంస్కారనహీనులన్నారు. కేవలం మతంనీ అడ్డుపెట్టుకొని రాజకీయం చేసే మీలాంటి దుష్టులకు ప్రతి ఒక్క ఓటరు రాముడు అవతారం ఎత్తి వచ్చే ఎన్నికల్లో సరైన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిచాల సత్యనారాయణ, అల్లూరి దేవారెడ్డి, అల్లకొండ లింగాగౌడ్, శ్రీహరి, నారాయణరెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, గంగాధర్, ఆదిరెడ్డి, అనంతరెడ్డి, రవి, వంశీ, చౌదరి, సంతోష్, కృష్ణమాచారి, మోహన్, రాజేష్, శేఖర్, సత్యనారాయణ, నవీన్, నర్స య్య, అనీల్, మోహన్, అశోక్, మధు, శ్రీకాంత్, రాము, పురుషోత్తంలతో పాటూ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా మానసాదేవీ ప్రతిష్టాపన మహోత్సవ అంకురార్పణ



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట ్టణంలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో పట్టన పురోహితులు పాలెపు రాముశర్మ వైధిక నిర్వాహణలో నాగేంద్ర సహిత మానసా దేవీ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ముందు గా గణపతిపూజ, స్వస్తి పుణ్యాహవచనం, మేదిని పూజ, యాగశాల ప్రవేశం, మంటపారాధన, జలాధివాసం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారికి అథరైజ్డ్ లెటర్ అందజేసిన టిఆర్ఎస్ నాయకులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

పురపాలక సంఘ చైర్‌పర్స న్ ఎన్నిక విషయంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సి ల్ సభ్యులకు విప్ జారి కోసం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కెసిఆర్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అథరైజ్డ్ లేటర్ ఇవ్వడం జరిగింది. ఈ అథరైజ్డ్ పత్రాన్ని ఎన్నికల అధికారి గౌతంరెడ్డి,జెడ్పి సీఈవోకి అందజేసిన బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్,ఉపాద్యాక్షులు వొల్లెం మల్లేషం,ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనందరావు,నాయకులు దావ

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### -ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

***వలిగొండ, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :***

రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మండలంలోని లోతుకుంట గ్రామంలోని మోడల్ స్కూల్ సెంటర్‌లో ఇంటర్ ప్రథమ సంవత్స వరం 178 మంది, ద్వితీయ సంవత్సరం 173 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. అదేవిధంగా ప్రభుత్వ వెంకటేశ్వర జూనియర్ కళాశాల సెంటర్‌లో ప్రథమ సంవత్సరం 153 మంది, ద్వితీయ సంవత్సరం 137 మంది విద్యార్థులు వ్రాయనున్నట్లు ప్రిన్సిపాల్ వై.రామ, లక్ష్మీకాంత్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లును పూర్తి చేశామని, అన్ని మౌళిక వసతులు ఏర్పాట్లు చేశామని తెలిపారు. విద్యార్థులు ఉదయం 8 గంటల నుండి ప్రవేశం ఉంటుందని, ఒక్క నిమిషం అలస్యం అయిన ప్రవేశం ఉండదని, విద్యార్థులు 8:45 గంటల వరకే సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. ఎస్ఐ డి.మహేందర్ లాల్ మాట్లాడుతూ.. ఇంటర్ పరీక్షల సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, విద్యార్థులు సమయానికి సెంటర్లకు చేరుకోవాలని సూచించారు.

## పాముకుంటలో గట్టగల్ల ఎల్లయ్య వర్ధంతి

***రాజాపేట, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :***

రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో గట్టగల్ల ఎల్లయ్య 19వ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. ఈ వర్ధంతిలో మండల పార్టీ కార్యదర్శి చిగుళ్ల లింగం, మూల పోశయ్య, జంగా అంజయ్య, రచ్చ నరసింహులు, సొంత సారపు లక్ష్యం పతి బాబురావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య పాల్గొని జెండా ఆవిష్కరించి ఎల్లయ్య గురించి మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో జిల్లా కౌన్సి ల్ సభ్యులుగా ఎన్నికై రాజాపేట మండల కార్యదర్శిగా పనిచేస్తూ రాజాపేట మండలంలో గల బంజరాయ భూములను పోరంబకు భూములను పేదలకు పట్టాలు ఇవ్వాలని, పేదలకకు ఇల్లు నిర్మించాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఉద్యమాల ద్వారా ప్రభుత్వానికి తెలియపరుస్తూ కమ్యూనిస్టు పార్టీ ఉద్యయం తోటి రోడ్లు వేయించడం జరిగిందన్నారు. పేదలకు భూములు పంపకం జరిగింది. ఎన్నో పేదలకు సంక్షేమ పథకాలను అందించిన గట్టగల ఎల్లయ్య అని అన్నారు. అలాగే మండల పార్టీ కార్యదర్శి సిగుల లింగ మాట్లాడుతూ.. రాజకీయ గురువుగా ఒక అన్నగా పార్టీ సిద్ధాంతాలు నేర్పుతూ ప్రేరణతో పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాజాపేట మండలంలో ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి తన వంతుగా కృషి చేస్తున్నానని, నిజమైన నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## స్పెల్ విరార్డ్ పోటీల్లో ర్యాంక్ సాధించిన విద్యార్థులు



**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**

ఇంగ్లీష్ లాంగ్వెజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పెల్ విరార్డ్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్‌ను జగిత్యాల జిల్లా విద్యార్థులు సాధించారు. అనురాగ యూనివర్సిటీ హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి స్పెల్ విరార్డ్ పోటీలు చేపట్టగా జిల్లాలోని కొత్తపేట్ పాఠశాలకు చెందిన ఖలీల్, టీఎస్ఎంఎస్ కండ్లపల్లి పాఠశాలకు చెందిన అర్షవర మ్మలు రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఈఎల్‌టీఏ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, కార్యదర్శి పాటిల్ ధరందీప్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగసుధా రాణి, వేణుగోపాల్‌రావు, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, శివకుమార్, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## అహంకారి అరవింద్ ఒళ్లు దగ్గర పెట్టుకో : కృష్ణారావు

**కోరుట్ల, ప్రభాతవార్త**



నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువా ్వడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019సంవత్సరంలో తనను పార్లమెంట్ సభ్యులుగా గెలిపిస్తే నిజామాబాద్‌కు పసుపుబోర్డు తీసుకువస్తామని హామి ఇచ్చారని, మూసివేసిన చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని హామి ఇచ్చారని, ఒకవేళా ప్రభుత్వ తెరిపించకపోతే తాను తన సొంత నిధులతో ఇక్కడే ఫ్యాక్టరీ నిర్మిస్తానని బాండ్ పేపర్ రాసి ఇచ్చారన్నారు. నేటి వరకు షుగర్ ఫ్యాక్టరీ తెరిపించలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ షుగర్ ఫ్యాక్టరీల పునరుద్దరణ కోసం కమిటీలు వేసి కార్యాచరణతో ముందుకు వస్తూ ఉంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నాడన్నారు. ఇప్పటికైనా ఎంపీ అరవింద్ తన పద్దతి మార్చుకోని అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

## ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న కోరుట్ల ఎమ్మెల్యే

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మండలంలోని పైడిమడుగు గ్రామంలో మంగళవారం పర్యటించారు. ఈమేరకు గ్రామంలో పలు వీధుల్లో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య లున్న మా దృష్టికి తెస్తే పరిష్కరానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, పీఏసీఎస్ చైర్మెన్ జగన్‌మోహన్ రావు,నాయకులు గోపాల్,రాము, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.–

# మక్కమాల పీఠాధిపతి శ్రీధర్ స్వామిజీకి ఘన సన్మానం

**మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త**




పట్టణంలోని ఆర్యవైశ్య సం ఘం ఆధ్వర్యంలో మక్కమాల పీఠాధిపతి శ్రీధర్ స్వామిజీని మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు మంగళవారం శాలువతో ఘనంగా సనామన్నినించారు. ఈ సందర్భంగా ఆలయ ఆధునీకరణ పనులను స్వామిజీ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి, వాసవి దేవాలయం అధ్యక్షుడు చాడ సురేష్, ఎల్మీ రవి, లక్ష్మినారాయణ, కొత్త నవీన్, కోట కిరణ్‌కుమార్, పడిగెల శ్రీనివాస్, శివ, సంతోష్, శ్రీనివాస్, సంతోస్, లవకుమార్,గోపి, రాజేష్, పాల్గొన్నారు.

# పదవులపై ఉన్న మోజు ప్రజా సమస్యపై లేదా..?

ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త :

ప్రజా ప్రతినిధులకు పదవులపై ఉన్న మోజు ప్రజా సమస్యలపై లేదా అంటే అవుననే విధంగా ఉంది ఇబ్రహీంపట్నం మండల ప్రజాప్రతినిధుల తీరు.మంగళవారం ఎంపిపి జాజాల భీమేశ్వరి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు.కాగా ఈ సమావేశానికి సర్పంచులు స్థానంలో ప్రత్యేక అధికారులు,ఎంపిటిసిలు పాల్గొని గ్రామాలలోని సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.కానీ ఎంపిటిసిల మధ్య ఉన్న విభేదాలతో పదవుల కోసం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి గ్రూప్ రాజకీయాలకు తెరలేపారు.ఎంపిపి జాజాల భీమేశ్వరి,వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డిలపై వేముల కుర్తి ఎంపిటిసి దేశెట్టి మమత ఆధ్వర్యంలో ఎంపిటిసిలు గత నెలలో అవిశ్వాస తీర్మాన పత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలో అధికారులకు అందజేసి క్యాంపు రాజకీయానికి తెరలేపింది.క్యాంపుకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ ఎంపిటిసిలు బిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.అవిశ్వాస తీర్మానంపై ఎంపిపి,వైస్ ఎంపిపిలు కోర్టు ద్వారా స్టే తేవడంతో అవిశ్వాస తీర్మానం కాస్త వాయిదా పడింది.అయితే సర్వసభ్య సమావేశానికి ఎంపిపి వైస్ ఎంపిపి కో ఆప్షన్ సభ్యులు,ఒక ఎంపిటిసి హాజరుకాగా,కాంగ్రెస్ పార్టీ తీర్థం ఉంచుకున్న ఎంపిటిసిలు సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టడంతో కోరం లేదని కారణంగా సభ అధ్యక్షురాలు ఎంపిపి సర్వసభ సమావేశం వాయిదా వేసినట్లు ప్రకటించారు.గత డిసెంబర్‌లో సైతం కోరం లేదనే కారణంగా సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేశారు.ప్రజా సమస్యపై చర్చించి ప్రజలకు అన్ని విధాల అండగా ఉండాల్సిన ప్రజా ప్రతినిధులు పదవుల కోసం పెత్తనం కోసం సమావేశానికి



హాజరుకాకుండా సభ వీగిపోయేలా చేయడం ఏంటని రాజకీయ విశ్లేషకులు విమర్శిస్తున్నారు.సర్వసభ్య సమావేశానికి కోరం లేకుండా చేసేందుకు ఎంపిటిసిలను వాహనాలలో ఇతర ప్రదేశాలకు తరలించినట్లు సమాచారం.ప్రజా సమస్యలు తీర్చి ప్రజలకు అండగా ఉంటారని ప్రజలు ఎన్నుకుంటే పదవుల కోసం ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# మహిళల భద్రత,రక్షణకి షీటీమ్స్‌తో నిరంతర కృషి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

మహిళల,భద్రత రక్షణకై షీటీమ్ నిరంతర కృషి చేస్తోందని ఆపదలో ఉన్న మహిళలు, విద్యార్థినులు షీటీమ్ ఫోన్ ద్వారా ఆశ్రయించవచ్చని ఎఎస్ఐలు వలి బేగ్,శంకరయ్యలు అన్నారు.మంగళవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రూరల్ మండలంలోని జ్యోతిబా పూలే స్కూల్,కాలేజి,లక్ష్మిపూర్‌లో షీటీం,ఎహెచ్‌టియు టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఆవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు, బాలికల, విద్యార్థిని, విద్యార్థులు రక్షణకు పోలీస్ శాఖ తరపున షీటీమ్‌ను ఏర్పాటు చేసినట్లు షీటీం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన



కల్పిస్తున్నట్లు తెలిపారు.షీటీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని లేదా 8712670783 వాట్సాప్ ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్‌లైన్‌లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్,షీటీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు.జిల్లా పరిధిలో పాఠశాలలు,కళాశాలలను ఎంపిక చేసి,ఒక్కో పాఠశాలకు ఇద్దరి చొప్పున విద్యార్థినులకు సైబర్ నేరాలు,ఈవ్ టీజింగ్,ఆకతాయిల వేధింపులను అరికట్టడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.ఆపదలో ఉన్న మహిళలు బాలికలు విద్యార్థిని విద్యార్థులు వెంటనే జిల్లా షీటీం ఫోన్ నెంబర్ 8712670783 కి కాల్ చేసిన కానీ,వాట్సాప్ ద్వారా సందేశం పంపించి వెంటనే షీటీమ్స్ సహాయం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎఎస్ఐలు వలీబెగ్,శంకరయ్య,ఉమెన్ కానిస్టేబుల్‌లు సౌజన్య, పూజిత, మంజుల, ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

## పల్లె వెలుగు సర్వీసులు పెంచాలని ఆర్‌టిసి డిఎంకు వినతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



పల్లె వెలుగు బస్సు ట్రిప్పులు పెంచాలని కోరుతూ లక్ష్మిపూర్ ఎంపిటిసి గోవిందుల లావణ్య జలపతి ఆర్‌టిసిడియ్‌కు వినతి పత్రం అందించారు. ఎంపిటిసి మాట్లాడుతూ జగిత్యాల డిపో నుండి ఒకప్పుడు గొల్లపల్లి మండలంలోని వివిధ గ్రామాల మీదుగా ధర్మారం వరకు పల్లె వెలుగు సర్వీసులు నడిచేవని ఇప్పుడు అవి రావడం లేదని దీని వల్ల గ్రామాల్లోని నిరుపేద ప్రజలు,మహిళలు,విద్యార్తిని,విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పల్లె వెలుగు బస్సులు రాకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు,విద్యార్థిని,విద్యార్థులు ఉపయోగించుకోలేకపోతున్నారని కావున గొల్లపల్లి మండలంలోని గ్రామాలైన తిర్మలాపూర్,రంగధామునిపల్లి,లక్ష్మిపూరం,ధమ్మన్నపేట్ ఆత్మకూర్ గొల్లపల్లి మీదుగా ధర్మారం వరకు రోజుకు 04 ట్రిప్పులు పల్లె వెలుగు సర్వీసులను జగిత్యాల డిపో నుండి నడపాలని,అందులో 02 ట్రిప్పులు విద్యార్థుల కళాశాల సమయంలో,పాఠశాలల సమయంలో నడిపితే విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని కోరారు.ఆయన వెంట సోమ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిసి కులగణనతో బడుగు,బలహీన వర్గాలకు ఎంతో మేలు

**జిల్లా బిసి సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు గంగం జలజ**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిసి కులగణనతో రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేకూరుతుందని జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు గంగం జలజ అన్నారు.బిసి కుల గణనకు ఆమోదం తెలుపుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బిసి సంక్షేమ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలో బిసి కులగణనపై అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయని,దీనికి రాష్ట్రంలోని బిసి సమాజం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.బడుగు బలహీన వర్గాల బలోపేతమే లక్ష్యంగా అసెంబ్లీలో బిసిల కులగణన అంశాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కుల గణన కోసం అనేక సార్లు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద,హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద దీక్ష చేసి బిసిల గురించి నిరంతరం పోరాటం చేస్తూ బిసిల అభ్యుదయానికి కృషి చేస్తున్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్,పోరాట ఫలితమే కుల గణన అని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అంతేకాక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వెంటనే కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించి బిసికుల గణన చేపట్టాలని డిమాండ్‌చేశారు.

## విద్యుత్ వినియోగదారులు సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని విద్యుత్ శాఖ డిఈ ఏ.రాజిరెడ్డి ఉద్యోగులు,సిబ్బందికి సూచించారు.మంగళవారం రోజు మల్యాల,గొల్లపల్లి విద్యుత్ ఓ అండ్ ఎం సిబ్బందికి అంతర్గత సమర్థత అభివృద్ధికోసం మల్యాలలో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,33/11 కెవిల లైన్ల నిర్వహణ తరచుగా పరిశీలిస్తూ విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలని సూచించారు.గృహాజ్యోతి పథకం గురించి వినియోగదారుల సందేహాలను నివృత్తి చేయాలని,ఐఆర్‌డిఎ విధానంలోనే బిల్లింగ్ చేయాలని,నిర్ణీత సమయంలో కరెంట్ బిల్లులు రీడింగ్ తీయాలని,కాలిపోయిన చెడిపోయిన మీటర్లను వెంటనే మార్చి సరైన బిల్లులను అందజేయాలన్నారు.ఎక్కడైనా ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే వెంటనే వాటిస్థానంలో మరొక్క దానిని ఏర్పాటు చేసి పంటలు ఎండిపోకుండా చూడాలన్నారు.విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.సిబ్బంది హెడ్ క్వార్టర్లోనే ఉండి వినియోగదారులకు సత్వర సేవలందిస్తూ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎడిఈ వరుణ్‌కుమార్,బాలలింగంలు,ఏఈలు,సబ్ ఇంజనీర్లు,మల్యాల గొల్లపల్లి విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల అధికారికి అథరైజ్డ్ లెటర్ అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

రూరల్ మండల ఎంపిపి ఎన్నిక విషయంలో బిఆర్ఎస్ పార్టీ మండల పరిషత్ సభ్యులకు విప్ జారీ కోసం బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కెసిఆర్ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌కి అథర్వైజ్డ్ లెటర్ ఇవ్వడం జరిగింది.ఇట్టి అథరైజ్డ్ పత్రాన్ని ఎన్నికల అధికారి మధన్‌మోహన్ అడిషనల్ డిఆర్డీఎకు అందజేసిన బిఆర్ఎస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు బాల ముకుందం,ప్యాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి,జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు దావ సురేష్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రయాణికుల త్రాగునీటి కొరకు బోర్ రిపేర్

బుగ్గారం,ప్రభాతవార్త :

బుగ్గారం మండల కేంద్రంలోని మంగళవారం రోజున బుగ్గారం న రోడ్డు వద్ద వేసవి కాలంలో ప్రయాణికుల కొరకు త్రాగునీటి సమస్య లేకుండా ఉండడానికి ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న బోరింగ్ చెడిపోయి ఉండడం వలన త్రాగు నీటి సమస్య ఉంది.ప్రజల సౌకర్యార్థం కొరకు బోరును మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాగు చేయించి సమస్య పరిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేముల సుభాష్,ఉపాధ్యాక్షుడు నగునూరి నర్స గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు



కొడిమ్యాల రాజన్న,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడేపు లింగన్న,బక్కన్న,తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, వైస్ చైర్మన్ తాళ్ళపల్లి సదయ్య లు ఏకగ్రీవం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని పోత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో సోమవారం అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఎన్నికలు జరిగాయి. ఇందులో డైరెక్టర్లు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఆళ్ళ సుమన్ రెడ్డి, బోంగోని శ్రీనివాస్, చింతం కుమారస్వామి, కాంతాల సమ్మిరెడ్డి, కట్కూరి కవిత, కోట విజయ, తాళ్ళపల్లి సదయ్య, కొట్టే దేవేందర్, గుగులోతు పర్శ, పదిమంది సభ్యులు పాల్గొన్నారు. సింగిల్ విండో చైర్మన్ గా పోత్కపల్లి గ్రామానికి చెందిన ఆళ్ళ సుమన్ రెడ్డి, వైస్ చైర్మన్ గా కనగర్తి గ్రామానికి చెందిన తాళ్ళపల్లి సదయ్యలు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జిల్లా అధికారి శ్రీమాల తెలిపారు. అనంతరం చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి మాట్లాడుతూ.... నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే విజయ రమణ రావుకు అదే విధంగా మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డికి అదే విధంగా మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డికి, సహకరించిన తోటి డైరెక్టర్లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. డైరెక్టర్ల సహకారంతో ముందుకెళ్తానని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వారికి ఎప్పటికి అందుబాటులో ఉండి పనిచేస్తానని, ఆరుకాలం కష్టపడి పండించిన పంటను తరుగు లేకుండా కష్టపడి పండించిన పంటను తరుగు లేకుండా కొనుగోలు చేసి ఎలాంటి అవకతవకు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ప్రతి గ్రామంలో కో ఆపరేటివ్ సంఘం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ నేపథ్యంలో అధ్యక్షుడు తాళ్ళపల్లి సదయ్య మాట్లాడుతూ... నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే విజయ రమణ రావుకు నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పగించిన మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులు ఎలాంటి పనులు ఉన్నవారికి ఇబ్బందులు జరగకుండా అందుబాటులో ఉండి పనిచేస్తామని వారన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ... గత కొద్ది రోజులుగా ఉత్కంఠ భరితంగా సాగిన చైర్మన్ పై అవిశ్వాసంలోకి సోదరుడు సుమన్ రెడ్డికి చైర్మన్



రావడం చాలా ఆనందంగా ఉందని, దీనికి సహకరించిన మిగతా డైరెక్టర్లకు, పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ఆదేశాలతో సహకార సంఘం అభివృద్ధికి తమ వంతు తప్పకుండా సహకారాలు అందిస్తామని, రాబోయే రోజుల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు అన్వేషిస్తూ ఎమ్మెల్యే నాయకత్వంలో రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారు పండించిన పంట సేకరించడంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని, రైతుల కళ్ళల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని వారన్నారు. ఎన్నికైనా ఆళ్ళ సుమన్ రెడ్డి, తాళ్ళపల్లి సదయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల లోపాయకారి ఒప్పందం

### -బిజెపి జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు డికె అరుణ



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు లోపాయికారి ఒప్పందంతో పని చేస్తున్నారాని బిజెపి జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు డికె అరుణ తెలిపారు. మెట్‌పల్లి పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు డికె అరుణ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ విజయసంకల్ప యాత్రలో ప్రజల నుండి విశేషమైన స్పందన లభిస్తుందన్నారు. ప్రధాని మోడీ ఏళ్ళ నుండి పరిష్కారం కానీ సమస్యలకు పరిష్కారం చూపారాని ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ వంటివి అమలు చేసి చూపారాన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి పార్టీని బదానం చేస్తున్న ప్రయత్నంలో భాగంగా బిజెపి పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని దుష్ప్రచారం చేస్తున్నారాని కానీ బిఆర్ఎస్, కాంగ్రెస్ లోపాయికారి ఒప్పందంతో పని చేస్తున్నారాని ఇట్టి విషయంలో త్వరలోనే బయటపడుతుందని పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ఆదికారంలోకి వస్తేనే హామీలు నెరవేరుతాయని నమ్మబలుకుతూ 6 గ్యారంటీలతో అబద్దాలు ఆడుతున్నారాని కానీ కాంగ్రెస్ ఆధికారంలోకి వచ్చేది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలు విషయంలో బూటకపు మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతుందన్నారు. కాళేశ్వరం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సిబిఐ విచారణ అంటూ మాట్లాడిన విషయం అందరికి తెలిసిందే...కానీ ఇప్పుడు ఆధికారంలో ఉన్నప్పుడు ఎందుకు రేవంత్‌రెడ్డి మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఇట్టి విషయాన్ని గమనిస్తే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారాన్న విషయం అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణరావు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్, నాయకులు రావుల రామనాథ్, కొక్కు గంగాధర్, సుంకెట విజయ్, రమేష్‌యాదవ్, నరేష్, యాదగిరి, సదాశివ్, పంచర్ విజయ్, శ్రీనివాస్, లింగారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.500లకే గ్యాస్ సిలిండర్, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాల అమలు

### -హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు..

### సిఎం ప్లెక్సీకి పాలాభిషేకం



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

గ్యాస్ సిలిండర్ రూ.500లకు, రెండు వందల యూనిట్ల కరెంట్ ఉచిత పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన నేపథ్యంలో పట్టణంలోని శాస్త్రి చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి రత్నాకర్‌రావుల చిత్రపటాలతో కూడిన ప్లెక్సీకి కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు గ్యారంటీ పథకాలతో ఎలక్షన్‌లో హామీ ఇచ్చామని అలాగే వెంటనే పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు అరోపణలు మానుకోవాలని గత బిఆర్ఎస్ పార్టీ చేసిన అప్పులు, అవినీతి ద్వారా రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళ్ళిందని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలకు అన్ని సౌకర్యాల కల్పన, ఉద్యోగస్థులకు ఒకటో తేదిన జీతాలు అందుతున్నాయని, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, కౌన్సిలర్లు మర్రి సహదేవ్, యామ రాజయ్య, మార్గం గంగాధర్, చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, పిప్పెర రాజేష్, పట్టణ యూత్ అధ్యక్షుడు జెట్టి లింగం, ఎర్రోల్ల హనుమండ్లు యాదవ్, చరణ్‌సింగ్, కొమ్ముల సంతోష్, శంకర్ జాజాల రాజ్‌కుమార్, ఆనంద్, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

### మెట్‌పల్లి మండలంలో...

రాష్ట్ర ప్రభుత్వం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలలో 4వ గార్యరంటీ అయిన గృహాలక్ష్మి, మహాలక్ష్మి పథకాలను రాష్ట్ర సచివాలయం వేదికగా అమలుకు శ్రీకారం చుట్టిన తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మండలంలోని వెల్లుల్లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి రత్నాకర్‌రావుల చిత్రపటాలతో కూడిన ప్లెక్సీకి కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపిపి తోగిటి అంజయ్య, గోపిడి అక్కపల్లి, గూడూరు తిరుపతి, రాజరెడ్డి, అనిరెడ్డి శేఖర్, మోతె గణేష్, హరీష్, గంగారెడ్డి, అజయ్, శేఖర్, పవన్, నవీన్‌రెడ్డి, ముంజయ్య, కాపన్న, విజయ్, నీల, సుమలత, మధుకుమార్, భూమయ్య, రాజు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## కొలనూర్ సమ్మక్క - సారలమ్మ ఆదాయం సుమారు రూ. 10 లక్షలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని కొలనూర్ గుట్టలలో వెలిసిన సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించిన హుండీలను కొలనూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో హుండీలను కొలనూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో హుండీలను మంగళవారం విప్పగా ఆదాయం 7,78,476 వచ్చింది. అదే విధంగా కేశఖండన, మొక్కుబడి, కోడెలు కట్టుట, ఇతర చిట్టీల ద్వారా వచ్చిన ఆదాయం రెండు లక్షల 21వేల 140 రూపాయలు వచ్చాయి. కాగా మొత్తంగా 9 లక్షల 99 వేల 616 రూపాయలు వచ్చినట్లు జాతర నిర్వాహక కమిటి చైర్మన్ డేవిడ్ స్వామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయ ఈవో బి. సదయ్య, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, సీనియర్ అసిస్టెంట్ రత్నాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవి, ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్, కర్రి సంజీవ రెడ్డి, కమిటి డైరెక్టర్లు సామ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఫైల్ నెం: 16 మల్యాల 27

=========================================
=====

ఫోటో రైటప్: 01) వాణి

=========================================

## నేటి నుండి రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ట్రయల్ రన్

### - జిల్లా వ్యవసాయ అధికారి బి. వాణి

మల్యాల, ప్రభాత వార్త:

రైతు వేదికల ద్వారా ఆధునిక వ్యవసాయ పద్ధతులు రైతు సమస్యలు పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన రైతు వేదికలలో రాష్ట్ర ప్రభుత్వం వీడియో కాన్ఫరెన్స్ విధానాన్ని ప్రవేశపెడుతున్నందున రైతులకు వ్యవసాయ సలహాలు, సమాచారం శాస్త్రవేత్తలతో నేరుగా రైతులకు వివరించేందుకుగాను వీడియో కాన్ఫరెన్స్ విధానాన్ని నూతనంగా ప్రవేశపెడుతున్నారు. ఈ మేరకు జగిత్యాల జిల్లాలో మల్యాల, ఇబ్రహీంపట్నం, సారంగాపూర్, గొల్లపల్లి రైతు వేదికలను వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు, వీటిలో బుధవారం నుండి వీడియో కాన్ఫరెన్స్ ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి వాణి తెలిపారు.

## వరి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం ముత్యంపేటలో మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి వాణి రైతులకు సంబంధించిన వారి క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా యాసంగిలో వారి మొక్కల సాంద్రత ఒక చదరపు మీటర్ 66 మొక్కలు ఉండేటట్లు చూసుకోవాలని, దీని వల్ల మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని, రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం వరినాట్లు 55 నుండి 60 రోజులు కావస్తుందని, ప్రతి రైతు తప్పనిసరిగా చిరు పొట్ట దశలో యూరియా, పోటాషియం కలిపి చల్లాలని, అలాగే ప్రతి రైతు కాండం తులసి పురుగు అగ్గితెగులు నివారణకు కార్బన్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలని సూచించారు. అంతేకాకుండా రైతులు ఫాం ఆయిల్ పంటల సాగు పై దృష్టి సారించాలని, పంట మార్పిడి చేస్తే అధిక లాభాలు పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కరుణ కుమార్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

# ఉపాధి కూలీలకు గౌవర వేతనం ఇవ్వాలి

**-పనుల వద్ద మౌలిక వసతులకు కల్పించాలి**

**-సీపీఎం జిల్లా కమిటి సభ్యురాలు విమల**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు గౌరవ వేతనం ప్రకటించాలని సీపీఎం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటి సభ్యురాలు విమల డిమాండ్‌చేశారు. మంగళవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనుల వద్ద కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. పనిముట్లు ఇవ్వకుండా, ఎండ తీవ్రతను తట్టుకునేలా షామియాలు ఏర్పాటు చేయాలనీ, తాగు నీటి వసతి కల్పించాలన్నారు. పని చేస్తున్న సమయంలో ప్రమాదం జరిగితే ప్రథమ చికిత్స చేసేలా వైద్య సేవలు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి కూలికి పనికి తగిన వేతనం లభించడం లేదన్నారు. కూలీలు శ్రమ దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కూలీకి రోజుకు రూ.600లు చెల్లించాలన్నారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కారం అయ్యేవారకు సీపీఎం వారి పక్షన పోరాటం చేస్తుందన్నారు. ఆమె వెంట మహిళనాయకులు పాల్గొన్నారు.

# ఎంపి బండి సంజయ్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



**చొప్పదండి ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పదండి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై ఉపేంద్రచారికి ఫిర్యాదును అందజేసి అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడిలో ఎంపి బండి సంజయ్ మాట్లాడుతూ రాష్ట్ర రవాణ శాఖమంత్రి పొన్నంప్రభాకర్‌గౌడ్, ఆయన మాతృమూర్తిపై చేసిన వ్యాఖ్యలపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా ముక్కు నెలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ లో ఎలాంటి అభివృద్ది చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. రాముడి అక్షింతలు అని ఊరూరా, ఇంటింటా మీ స్వార్థ ప్రయోజానానికి ఎన్నికల్లో గెలవడం కోసమే ఈ కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, మండల పరిషత్ ఉపాధ్యాక్షురాలు మునిగాల విజయలక్ష్మి చందుగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్, మాజీ సర్పంచ్ మునిగాల సుదీప్త సుధాకర్ గౌడ్, బిసి సెల్ మండల అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూప, యువనాయకులు నిజానపురం చందు, సీనియర్ నాయకులు మావురం రాములు, కొలపురి శ్రీకాంత్, యామ తిరుపతి, బొడిగె తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణి



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలువురు నిరుపేద విద్యార్థునిలకు ఉమెన్స్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణి చేశారు. పాఠశాలకు దూరప్రాంతాల నుండి కాలినడకన వచ్చే 13 మంది విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణి చేశారు. ఉమెన్స్ డెవలప్‌మెంట్ వేల్ఫేర్ సొసైటి అధ్యక్షులు జమున, ప్రవీణ్‌కుమార్‌లు ఈ సైకిళ్లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, పిడి క్రిష్ణ, రఘీయ, నాగభూషణం, సత్యనారాయణ, పుష్పలత, సిఆర్‌పి అశోక్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటి చైర్మెన్ ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ తనకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబోజి సునిల్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతి పత్రం అందజేశారు. తాను పార్టీలో పలు పదవులను నిర్వర్తించి క్షేత్ర స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషిచేసానని పేర్కొన్నారు. మార్కెట్ కమిటి ఎస్.సి. రిజర్వేషన్ అయినందున తనకే కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## బిసి సెల్ మండల ఉపాధ్యాక్షులుగా యామ తిరుపతి



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల బిసి సెల్ ఉపాధ్యాక్షునిగా చొప్పదండి పట్టణానికి చెందిన యామ తిరుపతిని నియమించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, రుక్మాపూర్ మాజీ సర్పంచ్ చిలుక లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కదారి శంకర్, నిజానపురం చందు, తదితరులు పాల్గొన్నారు.

## బండి ప్రజాహిత యాత్రను అడ్డుకోవడం సిగ్గుచేటు

**- బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ**



**చొప్పదండి ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ చేపట్టిన ప్రజాహితయాత్రను కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడం సిగ్గుచేటని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాహిత యాత్రను అడ్డుకోవడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చెబితేనే అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

## బండి సంజయ్‌పై పోలీసులకు ఫిర్యాదు



**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలంటూ కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల ఎంపి బండి సంజయ్ కుమార్ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐ రఘుపతికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ప్రధాక కార్యదర్శి మ్యాన ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, ఆకునూరి బాలరాజు, సంగీతం శ్రీనివాస్, వైద్య శివప్రసాద్, సూర దేవరాజ్, కాముని వనిత తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ అభివృద్ధికి 2 కోట్లు మంజూరు

**- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్**



**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** సిరిసిల్ల మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వం రెండు కోట్ల నిధులు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ తెలిపారు. మంగళవారం సిరిసిల్లలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు కోట్ల రూపాయలను మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ల సహకారం, నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి చొరవతో ఈ నిధుల మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో పట్ట ణంలో గర్ల్స్ స్కూల్‌లలో మూత్రశాలలు, బోర్లకు, ప్రతి వార్డులో డ్రైనేజీలు, రోడ్డు నిర్మాణ పనులకు వినియోగించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, నాయకులు వైద్య శివప్రసాద్, స్వర్గం రాజు, నక్క నర్సయ్య, రఫీ, నల్ల శ్రవణ్, గడ్డం కృష్ణ పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజ్‌ను పాత జివో ప్రకారం అమలు చేయాలి

**- ఆదాయం వస్తుందని ప్రభుత్వం తెరపైకి ఎల్ఆర్ఎస్ అంశం**
**- కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్**



**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఎల్ఆర్ఎస్ పాత రెగ్యులరైజ్‌ను పాత జివో ప్రకారం అమలు చేయాలని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేదొకటి చేసేది ఇంకొకటని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గత ప్రభుత్వ ఎల్ఆర్ఎస్ జివో తీసుకొస్తే రాద్ధాంతం చేశారని ప్రస్తుతం అధికారంలోకి రాగానే ఎల్ఆర్ఎస్ అంశం తెరపైకి తెచ్చారని పెర్కోన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ 31 ఆగస్టు 2020న ఎల్ఆర్ఎస్ జివో తేవడం జరిగిందని ఆ జివోను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధమవుతుందని తెలిపారు. ఎల్ఆర్ఎస్ ద్వారా మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లు, గ్రామాల్లో లే అవుట్ లేని భూములను రెగ్యులరైజ్ చేసుకోవడానికి 25.44 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. కొందరు కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడంతో 25 శాతం మంది దరఖాస్తుదారులు హైకోర్టు సూచనలకు అనుగుణంగా రిస్క్ తీసుకుని రెగ్యులరైజ్ చేసుకున్నారని తెలిపారు. ఆ సమయంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర పదజాలంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉచితంగా రెగ్యులరైజ్ చేస్తామని మాట్లాడినారని వివరించారు. ఇప్పుడు 8 వేల కోట్ల ఆదాయం వస్తుండడంతో ఆ జివోనే కొనసాగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మీద నిలబడడం లేదని ఆరోపించారు. ఆనాడు సిఎంగా పదేళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అప్పటి సిఎం కెసిఆర్ తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ జివోను వచ్చే నెల చివరి వరకు పొడగిస్తున్నారని రెగ్యులరైజ్ పేరుతో పేద ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేయవద్దని ఇచ్చిన హామీని అమలు చేయానలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో అప్పుడు మాట్లాడింది తప్పు అని ఒప్పుకోవాలని పెర్కోన్నారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి దేశపతి శ్రీనివాస్, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, బొల్లి రామ్మోహన్, కౌన్సిలర్ రాజిరెడ్డి, నాయకులు మ్యాన రవి, జక్కుల నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ అధికారులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సెలక్షన్ గ్రేట్ లెవెల్ 13 ఇన్ ద పే ఆఫ్ మ్యాట్రిక్స్ ఆఫ్‌గా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌ను పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని పోలీసులు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఖాళీగా ఉన్న పోస్టులకు మార్చి రెండు లోగా దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం కింద 13 రకాల పోస్టులలో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసి, అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో జనవరి 10న జారీ చేసిన నోటిఫికేషన్‌లు ఆర్‌బిఎస్‌కె కింద డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌లోని 12 పోస్టుల నియామకం నోటిఫికేషన్‌ను, అలాగే జనవరి 25న జారీ చసిన యుపిహెచ్‌సి నోటిఫికేషన్‌లను జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రద్దు చేయడం జరిగిందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వార్త కథనాలకు స్పందన

## చెత్త శుద్ధికై కదిలిన పంచాయతీ కార్యదర్శులు

**- పల్లె ప్రకృతికి నీటి సరఫరా - 28 మంది కార్యదర్శులకు మెమోలు జారీ**
**- విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు - ఎంపీవో రాజు ఆదేశాలు**






**కోనరావుపేట,ప్రభాతవార్త:** డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్త శుద్ధి కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శులతో పాటు పంచాయతీ సిబ్బంది కదిలింది. గ్రామాల్లో తడి,పొడి చెత్తను ట్రాక్టర్లలో తరలించడంతో పాటు డంపింగ్ యార్డ్‌లో వేరు చేసేందుకు చర్యలు చేపట్టారు. కొద్ది రోజులుగా చెత్తను తీసుకవెళ్లి డంపింగ్ యార్డ్‌ల వద్ద కాల్చివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీని పై సోమవారం వార్త దినపత్రికలో చెత్త పై చిత్త శుద్ధి ఏది అనే శీర్షిక ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన మండల పరిషత్ అధికారి బోగం రాజు మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు మెమోలు జారీ చేశారు. 24 గంటలోపు సంజాయిసీ ఇవ్వాలనీ, లేని పక్షంలో శాఖపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. విధుల పట్ల ఎవరూ నిర్లక్ష్యం చేసిన ఊపేక్షించేది లేదన్నారు. అదేవిధంగా పల్లెప్రకృతి నిర్వహణ ఎప్పటికప్పుడు చేపట్టాలనీ, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని, దాని విషయంలో కోనరావుపేట పంచాయతీ కార్యదర్శి సాయికి మరో మెమో జారీ చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో యధావిధిగా ట్రాక్టర్లలో చెత్తను తీసుకపోవడం, ప్రజలకు తడి,పొడి పై అవగహన కల్పించేలా కార్యదర్శులకు పక్కా ఆదేశాలు జారీ చేశామని రాజు పేర్కొన్నారు.

## పోలీసు వాహనాలను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు వాహనాల పని తీరు, వాటి నిర్వహణను రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో పరిశీలించారు. వాహనాల పని తీరు, నిర్వహణపై రామగుండం ఎంటిఓ కన్నం మధు, బెల్లంపలి ఎంటిఓ శ్రీనివాసులు నివేదిక సిపికి అందజేపశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలోని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో గల పోలీసు వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజా సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణలో లోటు పాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, క్షుణ్ణంగా తనిఖీఉల చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ ఎసిపి సుందర్ రావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు దామోదర్, ఎంటిఓలు మధు, శ్రీనివాస్ తదితరులున్నారు.

# మహాలక్ష్మి.. గృహాజ్యోతి పథకాల అమలు పట్ల సర్వత్ర మహిళల హర్షం



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుండడం మంగళవారం మహాలక్ష్మి పథకం ద్వారా 500లకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200యూనిట్ల లోపు ఉన్న కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయడంతో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలు సర్వత్ర సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు హుజురాబాద్ పట్టణంలో గ్యాస్ బండలకు పూల దండలు వేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత, మండల అధ్యక్షురాలు లంకదారి లావణ్యలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను మాట తప్పకుండా మడమ తిప్పకుండా బడుగు వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా వ్యయ ప్రయాసాలకు ఓర్చి గ్యారెంటీలను అమలు చేస్తున్నదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు నాలుగు పథకాలను అమలు చేసిందని, అర్హులైన అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహిళ నేతలు విజ్ఞప్తి చేసారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా మిగతా పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని లావణ్య, పుష్పలతలు పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వానికి సహకరించి, ప్రజలకు అవసరమైన పథకాలను ప్రభుత వ్వం నుండి తీసుకుని, లబ్ధిపొందాలని మహిళ నేతలు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నేతలు ఆలేటి సుశీల, పొల్లు సునీత, మల్లీశ్వరి, కడారి తిరుమల, లక్ష్మి, చెల్పూర్ గ్రామశాఖ అధ్యక్షురాలు పుల్లా రాధ, కరీమ, మంజులలు పాల్గొనగా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి కిరణ్‌కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొల్లు బాబు, బిసి సెల్ అధ్యక్షులు సమ్మెట సంపత్‌కుమార్, ఎర్ర రవీందర్, యండి అప్సర్, మిడిదొడ్డి రాజులతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుండి రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ట్రయల్ రన్

**- జిల్లా వ్యవసాయ అధికారి బి. వాణి**

**మల్యాల, ప్రభాత వార్త:** రైతు వేదికల ద్వారా ఆధునిక వ్యవసాయ పద్దతులు రైతు సమస్యలు పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన రైతు వేదికలలో రాష్ట్ర ప్రభుత్వం వీడియో కాన్ఫరెన్స్ విధానాన్ని ప్రవేశపెడుతున్నందున రైతులకు వ్యవసాయ సలహాలు, సమాచారం శాస్త్రవేత్తలతో నేరుగా రైతులకు వివరించేందుకుగాను వీడియో కాన్ఫరెన్స్ విధానాన్ని నూతనంగా ప్రవేశపెడుతున్నారు. ఈ మేరకు జగిత్యాల జిల్లాలో మల్యాల, ఇబ్రహీంపట్నం, సారంగాపూర్, గొల్లపల్లి రైతు వేదికలను వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు, వీటిలో బుధవారం నుండి వీడియో కాన్ఫరెన్స్ ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి వాణి తెలిపారు.



## వేసవిలో సాగు, త్రాగు నీళ్ళ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలి

**- కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** వేసవిలో సాగు, త్రాగు నీళ్ళ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. మంగళవారం జగిత్యాల జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే వేసవి కాలం దృష్టా ్య నీటి ఎద్దడి లేకుండా ప్రణాళికబద్దంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే అధికారులు ప్రోటోకాల్ నిబంధనలు పాటించలేదని, అధికారులు చదువుకున్న వారు కాబట్టి ఎవరి భయపడాల్సిన అవసరం లేదని రాజ్యాంగబద్దంగా వ్యవహరించాలని కోరారు. అలాగే కోరుట్ల నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి చర్చించారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలి







### - డీఆర్ఓ పీ.పవన్‌కుమార్ - ఉత్సాహంగా సాగిన 2కే రన్

**కరీంనగర్,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకొని, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని డీఆర్‌వో పీ పవన్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 2కే రన్ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద 2 కే రన్‌ను డీఆర్‌ఓ ప్రారంభించారు. 2కే రన్ గీత భవన్ చౌరస్తా, బస్టాండ్ మీదుగా కలెక్టరేట్ వరకు సాగింది. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఆయా బ్యాంకుల అధికారులు, సిబ్బంది, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉత్సాహంగా రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ పవన్ కుమార్ మాట్లాడుతూ.. ఆర్థిక అక్షరాస్యతపై గ్రామాల్లో విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆర్థిక వృద్ధి సాధించేందుకు అందరూ సహకరించాలని పేర్కొన్నారు. లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ.. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు ఈనెల 26 నుంచి మార్చి 1 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో 250 మంది విద్యార్థులు, యువకులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేస్తామని చెప్పారు. అందరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌లకు ఎవరు స్పందించవద్దని, వ్యక్తిగత, బ్యాంకు ఖాతా వివరాలను చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో యూబీఐ డిజిఎం అపర్ణ, కేడీసీసీబీ సీఈవో సత్యనారాయణ రావు, ఎస్బీఐ చీఫ్ మేనేజర్ రామచంద్రుడు, డీఈవో జనార్ధన్‌రావు, కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, డిప్యూటీ కమీషనర్ స్వరూపా రాణి, స్పోర్ట్స్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి పద్మావతి, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేషనల్ సైన్స్ ఒలంపియాడ్‌లో ఆర్విన్‌ట్రీ విద్యార్థులకు బంగారు పథకాలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో కరీంనగర్ ఆర్విన్‌ట్రీ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఈ పరీక్షలో ప్రతి తరగతి నుండి ముగ్గురు విద్యార్థుల చొప్పున అన్ని తరగతులు కలిసి 24 మంది విద్యార్థులు జోనల్ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరచి బంగారు పథకాలను సాధించడం జరిగిందని పాఠశాలల చైర్మన్ బి.రమణరావు తెలిపారు. ఇంతటి ప్రతిభను కనబరచిన విద్యార్థులను పాఠశాలల చైర్మన్ రమణరావు విద్యార్థులను పథకాలతో ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ.. విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు, పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. తమ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర,



జాతీయ స్థాయిలో కూడా రాణిస్తున్నారని, ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్ బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఎం ఆప్ ట్యాంపరింగ్‌పైన అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీలు

### - తనిఖీలు నిర్వహించిన ఇతర ప్రాజెక్టు సిడిపివోలు

**మంథని - ప్రభాతవార్త:** మంథని ఐసీడిఎస్ ప్రాజెక్టు అధికారి కార్యాలయం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అదేవిధంగా సూపర్‌వైజర్ల కు సంబందించిన ఎం ఆప్‌ను కొంతమంది ట్యాంపరింగ్ చేశారనే ఆరోపణలు రావటంతో మంథని ఐసీడిఎస్ ప్రాజెక్టుకు సంబంధం లేని గోదావరిఖని, రామగుండం, పెద్దపల్లి ప్రాంతాలకు చెందిన ఐసీడిఎస్ సూపర్‌వైజర్ల ద్వార పలు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయించారు. దీనిలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పౌష్టికాహారం తో పాటు



వారు పిల్లలకు, గర్భిణీలకు, తల్లు లకు ఇచ్చే పౌష్టికాహారం వివరాలు, వాటి సంతకాలు ఫోటోలను తనిఖీ చేశారు. ట్యాంపరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సూపర్‌వైజర్ల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల స్టాక్‌రిజిస్టర్లను పరిశీలించారు. సోమవారం రీజినల్ జాయింట్ డైర్కర్ మంథని ఐసీడిఎస్ ప్రాజెక్టులో విచారణ జరిపిన సమయంలోనే ఏకకాలంలో ఇతర సిడిపివోలో వారికి అనుమానం ఉన్న ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలు చేశారు. ఈ సందర్బంగా వారు నివేదికలను ఆర్‌జెడికి అందించారు. ప్రాజెక్టు కార్యాలయంలో జరిగిన విచారణ నివేదికతో పాటు ఇతర సిడిపివో తనిఖీలు చేసిన నివేదికను సైతం రాష్ట్ర కమీషనర్‌కు అందించనున్నారు. ఇదిలా ఉండగా గత నాలుగు రోజుల నండి మంథని సిడిపివో పైన పత్రికల్లో వస్తున్న వార్త కథనాలపైన సూపర్‌వైజర్లు చేసిన ఫిర్యాదులపైన ఉన్నతాధికారుల విచారణలతో అధికారుల్లో ఈ విషయం చర్చనీయాంశమైంది. మంథని ఐసీడిఎస్ పరిధిలో జరిగిన అవినీతిపైన సమగ్ర విచారణ జరిపి కేవలం సిడిపివోనే భాద్యురాలిగా చేసి చేతులు దులుపుకోకుండా దీనిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిపైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**- అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిపైన చర్యలు లేవా ?**

మంథని ఐసీడిఎస్ ప్రాజెక్టు కార్యాయంలో పనిచేస్తున్న అవుట్‌సోర్సి ంగ్ ఉదో ్యగి తన విదులు తాను నిర్వహించకుండా సిడిపివో, సూపర్‌వైజర్ల విదుల్లో జోక్యం చేసుకుంటూ ఎం యాప్ ట్యాంపరింగ్‌తో పాటు అంగన్‌వాడీ టీచర్లుతో పాటు కొంతమంది సూపర్‌వైజర్లను డబ్బుల కోసం ఇబ్బందులు పెట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవుట్‌సోర్సి ంగ్ ఉద్యోగిపైన ఉన్నతాధికారులు చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. గతంలో సిడిపివోతో అవుట్‌సోర్సి ంగ్ ఉద్యోగికి మద్య ఆర్థికపరమైన లావాదేవీలు ఉండగా మద్యలో విభేదాలు రావటంతో సిడిపివో చేసిన అవినీతిని ఒక్కొక్కటిగా అతనే బయటపెడుతున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. అవుట్‌సోర్సి ంగ్ ఉద్యోగి తన విధులతో పాటు సూపర్‌వైజర్ల విధులు అప్పుడప్పుడు సిడిపివోకు సంబంధించిన కార్యాలయం పనులను చేయటంతో అతనికి అంగన్‌వాడీ కేంద్రాల నుండి కార్యాలయం సూపర్‌వైజర్ల వరకు నెల వారి మామూళ్లు అందుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. అవుట్‌సోరి ్సంగ్ ఉద్యోగిపైన ఇన్ని ఆరోపణలు వస్తున్న అతనిపైన చర్యలు తీసుకోవటానికి అధికారులు ఎందుకు నాన్చుచుదోరణి వ్యవహరిస్తున్నారో తెలియటం లేదు. ఇప్పటికైన మంథని ఐసీడిఎస్ ప్రాజెక్టు అధికారి కార ్యలయంలోని అవుట్‌సోర్సి ంగ్ ఉద్యోగిపైన తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కొంతమంది అంగన్‌వాడీ టీచర్లు బహిరంగానే పేర్కోనటం విశేషం.



# కేటీఆర్‌ను కలిసిన జివిఆర్, గడ్డం నాగరాజు

**మానకొండూర్, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనభ్యుడు కేటీఆర్‌ను హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జివి.రమాకృష్ణారావు, రాష్ట్ర టీఆర్ఎస్ నాయకుడు గడ్డం నాగరాజు మర్యాదపూర్వకంగ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# కరీంనగర్ వార్త

## రాష్ట్ర స్థాయి కుంగ్ఫు కరాటే పోటీల్లో కోరా జాన్సన్ విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఈ నెల 25న ఆదివారం కరీంనగర్ జిల్లాలో బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో రెవెన్యూ గార్డెన్స్‌లో రాష్ట్రస్థాయ కుంగ్ఫూ, కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నగరంలోని కోరా జాన్స న్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.మనస్విని, పి.అనన్య పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ చూపి మనస్విని కాంస్య పతకం, అనన్య సిల్వర్ పతకం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ, సంతోష్‌రెడ్డిలు విద్యార్థులకు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంపి బండి సంజయ్ ప్రజాహిత యాత్రలో ఉద్రిక్తత

### మంత్రి పొన్నంపై సంజయ్ అనుచిత వ్యాఖ్యలకు నిరసన
### బండి దిష్టిబొమ్మ దగ్ధం, చిగురుమామిడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాధు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలో భారతీయ జనతాపార్టీ నిర్వహింప తలపెట్టిన ప్రజాహిత యాత్ర స్వల్ప ఉద్రిక్తలకు దారి తీసింది. సోమవారం రోజున ఇందుర్తి, చిన్న మల్కునూర్‌తో బాటు చిగురుమామిడి గ్రామంలో నిర్వహించిన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎంపి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం రోజున నిరసన కార్యక్రమాలు చేపట్టి బండి సంజయ్ ప్రజా యాత్ర కొనసాగనివ్వమని, అడ్డుకుంటమని చెప్పిన మాటలకు ఘర్షణ వాతావరణం చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తుగా సుందరగిరిలో భారీగా మొహరించారు. ప్రధాన రహదారిపై భారీకెడ్లు ఏర్పాటు చేసి అనుమానిత వ్యక్తులను అటు వైపు వెళ్ళనివ్వకుండా మూడు గంటల పాటు ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు పోలీసులు ప్రయత్నం చేశారు. సోమవారం రోజున ప్రజాహిత యాత్రలో భాగంగా ఎంపి బండి సంజయ్ బొమ్మనపల్లిలో బస చేసిన విషయం తెలిసిందే. అయితే బొమ్మనపల్లి నుండి హుస్నాబాద్ వైపు వెళ్ళనివ్వకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకునే ప్రయత్నం బొమ్మనపల్లి గ్రామంలో కూడా జరిగింది. తమ నాయకుడిపై వ్యక్తిగతమైన అనుచిత మాటలకు వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బొమ్మనపల్లిలో ఇరు పార్టీల కార్యకర్తలకు గొడవలు జరగకుండా పోలీసుల ముందస్తు అరెస్టుల పర్వం కూడా కొనసాగింది. ఎట్టకేలకు ఎటువంటి గొడవలు జరగకుండా బొమ్మనపల్లి నుండి బండి సంజయ్ రాములపల్లి గ్రామం వైపు ప్రజాహిత యాత్రలో వెళ్ళడంతో చిగురుమామిడి మండలంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

**చిగురుమామిడిలో బండి దిష్టి బొమ్మ దగ్ధం, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాధు ..** మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎంపి బండి సంజయ్ చేసిన వివాదాస్పద అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పోలీస్ స్టేషన్‌లో బండి సంజయ్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాధు చేశారు. అనంతరం మండల కేంద్రంలో బండి దిష్టి బొమ్మను చెప్పులతో కొట్టి దగ్ధం చేశారు. బండి సంజయ్ వెంటనే పొన్నం ప్రభాకర్‌కు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు పట్టుబటాట్టారు. మంగళవారం రోజున చిగురుమామిడి మండలంలో కొన్ని గంటల పాటు ఇరు పార్టీల నడుమ ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకోవడంతో మండల ప్రజలు ఉలిక్కి పడ్డారు.

# ఆరు గ్యారంటీలతో అమ్మలతో మహిళ లోకం సంబరాలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం ఏర్పాటైన 80 రోజుల్లోనే నాలుగు పథకాలను అమలు చేయడం గొప్ప విషయామని యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాలలో భాగంగా రెండు పథకాలను మంగళవారం చేవెళ్ళలో ప్రారంభిస్తున్న సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో సుమారు 300 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. పేద ప్రజలకు గ్యాస్ ధరను రూ. 1200 నుండి తగ్గించి రూ. 500 లకే ఇవ్వడం, పేదల కష్టాన్ని అర్థం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ను ఇవ్వడం దానిని కూడా మంగళవారం ప్రారంభించిడం శుభసూచకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మొలుగూరి సదయ్య, గూడెం సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు సజ్జు, గడ్డం దీక్షిత్, పూదరి శివ కుమార్ గౌడ్, పలువురు మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య సంఘాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

మహిళా సమాఖ్య సంఘాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైనే ఉందని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. మంగళవారం జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో జీవన జ్యోతి పట్టణ సమాఖ్య మహాసభ నిర్వహించారు. ఈ మహా సభకు ముఖ్య అతిధులుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ ఎండి. ఆయాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ఎవరో వస్తారు.. ఏమో చేస్తారని ఎదురు చూడకుండా మన కాళ్ళ మీద మనం నిలబడాలని ఆయన అన్నారు. పొదుపు సంఘాలలో పొదుపు చేసుకున్న డబ్బులను ఆడిట్ నిర్వహించుకొని లెక్కలు సరిచూసుకోవాలని మహిళలకు సూచించారు. మహిళలు కుటీర పరిశ్రమలు నెలకొల్పుకుని మనం తయారు చేసిన వస్తువులను మనమే కొనుగోలు చేసుకునే విధంగా చూడాలని సూచించారు. వేసవికాలంలో నీళ్ళు చాలా ముఖ్యమని, నీళ్ళు లేనిదే మన మనుగడ కొనసాగదని, నీళ్ళను పొదుపుగా వాడుకోవాలని చివరి ఇండ్ల వరకు నీళ్ళు చేరేలా చూడాలని కోరారు. మున్సిపల్ కమీషన్ ఆయాజ్ మాట్లాడుతూ మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు శిక్షణ తీసుకుని కుటీర పరిశ్రమలు నెలకొల్పుకుని ఉపాధీతో పాటు జీవన ప్రమాణాలు పెంచుకోవాలని ఆయన అన్నారు. శిక్షణ పొందిన మహిళా సంఘాల సభ్యులకు లోన్ సౌకర్యంతో పాటు రా మెటీరియల్ అందజేస్తారని తెలిపారు. పట్టణ పారిశుద్ధ్యం మహిళల చేతుల్లోనే ఉందని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలో మహిళా సంఘాల సభ్యులు ఉంటారని, పట్టణ అభివృద్ధికి వంద శాతం పన్నులు కట్టే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంసి శ్రీవాణి, ఏడిఎంసి మల్లీశ్వరి, సిఎల్ఆర్పీలు జ్యోతి, మంజుల, సరళ, అర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫారం పై గుర్తు తెలియని వ్యక్తి మృతి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



మంగళవారం ఉదయం జమ్మికుంట రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫారం నెంబర్ 1 పై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపారు. మృతుని వద్ద జమ్మికుంట గవర్నమెంట్ హస్పటల్ ఓపి చిట్టి లభించిందని, ఆ ఓపి చిట్టిలో అతని పేరు సాగర్(30) తండ్రి పేరు జితేందర్ తప్ప మరే వివరాలు, గుర్తింపు కార్డులు లేవని తెలిపారు. మృతుడు అనారోగ్యం వలన మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. మృతుడు బ్లూ కలర్ ఫుల్ షర్ట్ దానిపై పసుపు రంగు నిలువు గీతల డిజైన్ కలదని, బ్లాక్ లోయర్ ప్యాంట్ ధరించి ఉన్నడని తెలిపారు. రామగుండం ప్రభుత్వం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఏమైనా వివరాలు తెలిసినచో ఫోన్ నెంబర్ 9949304574, 8712658604 కి తెలుపాలని ఆయన తెలిపారు.

## రేషన్ బియ్యం పట్టివేత..

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం పోలీసులు గస్తీ తిరిగి వస్తుండగా వీణవంక గ్రామానికి సమీపంలో ఎదురుగా వస్తున్న వీణవంక మండల కేంద్రానికి చెందిన పస్తం సమ్మయ్య బి.నెం టిఎస్ 02 యుడి 0981 గల ట్రాలీతో వస్తుండగా ఆపి పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా 10 సంచులలో సుమారు 4 క్వింటాళ్ళ రేషన్ బియ్యంను గుర్తించి ఆ వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించి హుజురాబాద్ సివిల్ సప్లై డిప్యూటి తహాశీల్దార్ కు సమాచారం అందించినట్లు ఎస్ఐ బి. వంశీ కృష్ణ మంగళవారం తెలిపారు.

## అలరించిన వైజ్ఞానిక ప్రదర్శన..



**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం మామిడాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయులు తాటి రాజేశ్వర్ రావు, సురేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులచే వివిధ భౌతిక, జీవశాస్త్ర ప్రయోగాల కృత్యాలను మైటోకాండ్రియా, న్యూరాన్, హృదయం, విసర్జక వ్యవస్థ నమూనాల ప్రదర్శనలు అలరింపజేశాయి. అంతేకాకుండా విద్యార్థుల చేతులపై మెహందీ చే వేసుకున్న వివిధ విజ్ఞాన చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ప్రధానోపాధ్యాయులు సుద్దాల శోభారాణి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు విజ్ఞాన శాస్త్రం పట్ల అవగాహన పెంపొదించుకుని భావిశాస్త్రవేత్తలుగా ఎదిగి దేశాభివృద్ధికి పాటుపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సరిత రాణి, సరోజన, సంగీత, సుజాత, రాము, శైలజ, తిరుపతి రెడ్డితో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరం లేక వాయిదా పడ్డ సర్వసభ్య సమావేశం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కోరం లేక వాయిదా పడ్డ సర్వసభ్య సమావేశం. ఎంపిపి జాజాల భీమేశ్వరి అధ్యక్షతన మంగళవారం తలపెట్టిన ఎంపిటిసిల కోరం లేకపోవడంతో వాయిదా పడినట్లు ఎంపిపి జాజాల భీమేశ్వరి మంగళవారం ప్రకటించారు. కాగా గత డిసెంబర్‌లో కూడా సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి వాయిదా వేశారు. మళ్ళీ ఇప్పుడు కూడా వాయిదా పడడంతో సమస్యల పరిష్కారం జరిగేనా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# హుజూరాబాద్ వార్త

## భవన నిర్మాణ కార్మికులకు 6వేల పెన్షన్ చెల్లించాలి : ఏఐటియూసి అధ్యక్షులు రాజు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కార్మిక శాఖ డిసిఎల్ కు వినతి పత్రం సమర్పించుటకు భవన నిర్మాణ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి హన్మకొండ జిల్లా అధ్యక్షులు జక్కు రాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను, పరిశ్రమల పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు. ప్రస్తుతం భవన నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం ఒక్క శాతంగా ఉన్న శిస్తును రెండు శాతంగా పెంచాలని, 60 సంవత్సరాలు వయసు పై బడిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు 6వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, సలహా బోర్డ్ కార్మిక గుర్తింపు పొందిన నాయకులను సభ్యులుగా తీసుకోవాలని కోరారు. మరణించిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, సాధారణ మరణం చెందిన వారికి ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు ప్రతి మండలం నుంచి తమ యొక్క హక్కుల సాధనకై హన్మకొండ కలెక్టరేట్ కార్మిక శాఖకు ఉదయం 10 గంటలకు ప్రతి భవన నిర్మాణ కార్మికులు ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేయాలని తెలిపారు.

## స్కూల్ బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం

### ఒకరికి తీవ్ర గాయాలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



ఆగి ఉన్న స్కూల్ బస్సును ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో మంగళవారం ఆగి ఉన్న స్కూల్ బస్సును నడికుడ గ్రామానికి చెందిన బియాల ప్రశాంత్ రావు ద్విచక్ర వాహనం పై అతివేగంతో వచ్చి ఆగి ఉన్న స్కూల్ బస్సును ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అక్కడ ఉన్న స్థానికులు 108 కి సమాచారం ఇవ్వడంతో అతనిని ఆసుపత్రికి తరలించారు.

## స్వల్పంగా పెరిగిన పత్తి ధరలు

### పత్తి గరిష్ట ధర రూ. 7150

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో మంగళవారం పత్తి ధరలు స్వల్పంగా పెరిగాయి. ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పత్తి ధరలు ఈ సంవత్సరం ప్రారంభం నుండి ఆశాజనకంగా లేవు. ప్రభుత్వ మద్ధతు ధరల కంటే తక్కువగా పత్తి ధరలు పలికాయి. రైతులు పండించిన పత్తిని నాణ్యత ప్రమాణాలకు లోబడి కొంత మేరకు ప్రభుత్వ మద్ధతు ధరలకు సిసిఐ కొనుగోలు చేసింది. కానీ నాణ్యత ప్రమాణాలు లేని పత్తిని ప్రైవేట్ వ్యాపారులు ప్రభుత్వ మద్ధతు ధరలకు లోపే కొనుగోలు చేశారు. ఈ సంవత్సరం రైతులకు గిట్టుబాటు ధర లేక అటు పంట దిగుబడి ఆశించిన మేరకు రాక పోవడంతో రైతులు రెండు విధాలుగా నష్టపోయారు. మంగళవారం రైతులు విడి పత్తిని 65 వాహనాలలో 713 క్వింటాళ్ళ విడి పత్తిని విక్రయానికి తీసుకురాగా పత్తి గరిష్ట ధర రూ. 7150, మోడల్ ధర రూ. 7000, కనిష్ట ధర రూ. 6300 కు వ్యాపారులు కొనుగోలు చేశారు. 9 మంది రైతులు 20 క్వింటాళ్ళ పత్తిని సంచులలో తీసుకురాగా గరిష్ట పత్తి ధర రూ. 6500, మోడల్ ధర రూ. 6000, కనిష్ట ధర రూ. 5500 చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారని మార్కెట్ కార్యదర్శి రెడ్డినాయక్ తెలిపారు.

## రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు పితృ వియోగం

అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందిన మల్లయ్య

భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళి అర్పించిన రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

పలువురు సందర్శించి, శవయాత్రలో పాల్గొన్న ప్రముఖులు



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తండ్రి కోరుకంటి మల్లయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ శాసన సభ్యులు సోమారపు సత్యనారాయణ మల్లయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కోరుకంటిచందర్‌ను ఓదార్చారు. మల్లయ్య అంతిమ యాత్రలో పలువురు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 1లో క్వార్టర్ కౌన్సెలింగ్



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1లో విధులు నిర్వహిస్తున్న అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో, వివిధ క్యాటగిరిలలో పని చేస్తున్న ఎస్‌సిడబ్ల్యూఎ క్యాటగిరి 1 నుంచి క్యాటగిరి 6 వరకు ఉద్యోగులకు స్థానిక ఆర్‌సిఓఎ క్లబ్‌లో క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ క్వార్టర్ కౌన్సెలింగ్‌లో డి టి-2, ఎస్‌టి 2, ఎండి టైప్ క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. మొత్తం 87 క్వార్టర్‌లకు కౌన్సెలింగ్ చేపట్టారు. ఈ క్వార్టర్‌లను అర్హత, క్యాటగిరిని, పదవీని బట్టి క్వార్టర్‌లను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ క్వార్టర్ కౌన్సెలింగ్‌ను పూర్తి పారదర్శకంగా అధికారుల సమక్షంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోషం, డిప్యూటీ పర్సనల్ అధికారి నరేష్ చక్రవర్తి, సీనియర్ పిఒ బంగారు సారంగపాణి, సంక్షేమాధికారులు హనుమంత రావు, రవీందర్, గణేష్, క్వార్టర్ సెక్షన్ సిబ్బంది మదన్, అన్వేష్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## 5కె రన్ కార్యక్రమానికి విరాళం



చందుర్తి, ప్రభాతవార్త.

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై మార్చి 3వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న 5కె రన్ కార్యక్రమానికి చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఎన్ఆర్ఐ మోతే రాములు, మోతె భరత్ సాయిలు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్‌కు మంగళవారం అందజేశారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మోతే రాములు తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల బాబు తదితరులున్నారు.

## ఎంపీ బండి సంజయ్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



చందుర్తి, ప్రభాతవార్త:

బిజెపి ఎంపీ బండి సంజయ్‌పై చందుర్తి పోలీస్ స్టేషన్‌లో చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, వేములవాడ నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీకాంత్‌కు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ బండి సంజయ్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అతని కుటుంబ సభ్యులకు బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకయాల కోసం అందరికీ ఆరాధ్యుడైన శ్రీరాముడిని తమ స్వార్థ రాజకీయాల కోసం వాడుకునే ఏకైక స్వార్థ పరులు బిజెపి నాయకులని అన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిచి బండి సంజయ్ చేసిన అభివృద్ధి ఏమీ లేదని, అందుకే అభివృద్ధి చేస్తున్న వారిపై బురద జల్లుతున్నారని ఆరోపించారు. బండి సంజయ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం గౌడ్, దూది శ్రీనివాస్ రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, సంతపురి బాలు, ఇందూరి మధు, దారం చంద్రం, బీమరాజు కనకరాజు, ముస్కు మల్లారెడ్డి, పోతరాజు రవి, పొంచెట్టి తిరుపతి, అజయ్ తదితరులున్నారు.

## గోరుముద్ద కార్యక్రమానికి విరాళం



చందుర్తి, ప్రభాతవార్త:

చందుర్తి మండలం మల్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గోరుముద్ద కార్యక్రమానికి కట్టలింగంపేట గ్రామానికి చెందిన శివల ఆది మల్లయ్య జ్ఞాపకార్థం రూపాయలు 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే స్వామి వివేక నంద యూత్‌క్లబ్ సభ్యులు రూపాయలు 3వేలు అందజేశారు. మల్యాల జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని యూత్ క్లబ్ సభ్యులు, కట్టలింగంపేట గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్రి అంజయ్య, రాజేశ్వర రావు, భర్తర్, గంగాధర్, మధు, లోకోజి సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లా కేంద్రంలోని స్థానిక ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, జెఎన్‌టియు కళాశాల జగిత్యాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి, ఆచార్య సతీష్, డాక్టర్ పుల్ల సమ్మయ్య ఎస్ఆర్ యూనివర్సిటీ రీసెర్చ్ డైరెక్టర్ హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్ పురోగతి అంతా యువత చేతుల్లోనే ఉందని వారన్నారు. విద్యార్థులు సమర్థవంతమైన సూచనలు, సలహాలు అందించాలని అన్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన యువత దేశం కోసం పని చేయాలని అన్నారు. జీవితం పరుగు పందెం లాంటిదని, పడిలేచే కెరటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు, వెండి పతకాలు, డిగ్రీ పట్టాలు, ఉత్తీర్ణులైన విద్యార్థులకు ముఖ్య అతిథులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేష్, ఈవో సురేష్, రాజిరెడ్డి, డాక్టర్ నటరాజన్, డాక్టర్ ఆరిఫ్, స్వామి, ప్రభాకర్ తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన ఫయాజ్



మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంథని నియోజక వర్గానికి చెందిన ఫయాజ్ హైదరాబాద్‌లోని సెక్రటరియేట్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేశారు. మంథని నియోజక వర్గంలోని చందనాపూర్‌లో ఇప్పటికీ చాలా భూములు ధరణిలో రిజిస్టర్ కాలేదని, రైతులు రైతు బంధు, రుణం తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరినట్లు ఫయాజ్ తెలిపారు.

## మార్చి 4న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మార్చి 4న సోమవారం రోజున జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పి సిఇఓ కె.నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 4న మధ్యాహ్నం 2గంటలకు రామగుండం ఎన్టీపీసీ మిలినీయం హాల్ నందు నిర్వహించే జడ్పి సర్వసభ్య సమావేశానికి గౌరవ సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాల్సిందిగాకోరారు. సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జడ్పి సిఇఓ ఆ ప్రకటనలో కోరారు.

## బ్యాంక్ సిబ్బంది ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహణ



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఆర్థిక అక్షరాస్యత వీక్ 2024లో భాగంగా మంగళవారం పెద్దపల్లిలో 2కె రన్/వాక్-థాన్ అమర్ నగర్ నుంచి అయ్యప్ప టెంపుల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్ తెలిపారు. అనంతరం పెద్దపల్లిలో గర్ల్స్ హైస్కూల్‌లో బ్యాంకర్లు పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, బ్యాంక్ సిబ్బంది తదితరులున్నారు.

## చందుర్తి ఎస్ఐకి సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్‌ను చందుర్తి మండల ముదిరాజ్ సంఘం నాయకులు మంగళవారం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు పిట్టల బాబు, ఎన్ఆర్ఐ మోతే రాములు, ముదిరాజ్ సంఘం నాయకులు గామ రాజు, తిరుపతి, నారాయణ, నర్సయ్య, నారాయణ, బాబు తదితరులున్నారు.



# బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ముక్కెర సతీష్‌కుమార్

**మానకొండూర్, ప్రభాతవార్త :**
కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ బీసీ వర్గ ప్రజల అభివృద్ధికోసం పార్లమెంట్‌లో మాట్లాడడం చేతగాని బీసీ ద్రోహి అని మానకొండూర్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముక్కెర సతీష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ బండి సంజయ్‌కుమార్ రెచ్చగొట్టే మాటలు తప్ప ప్రజా సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన గొప్పనేత రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అని అలాంటి నేతపై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. అసెంబ్లీలో బీసీ కుల గణన తీర్మానాన్ని ప్రవేశపెట్టేలా కృషిచేసిన బీసీ సంక్షేమశాఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేరు తీసే అర్హత ఎంపీ బండి సంజయ్‌కి లేదన్నారు. కేంద్రంలో బీజేపీ ఉన్నప్పటికీ, బీసీ కులగణన చేపట్టి జనాబా పరంగా రిజర్వేషన్ కల్పించేలా పార్లమెంట్‌లో కొట్లాడే దమ్ముందా బండి సంజయ్ లేదన్నారు. హిందు ధర్మం స్త్రీని, తల్లిని గౌరవించడం నేర్పుతుందని అమ్మను ఆరాధించడం నేర్పుతుంది నీలాగా సభ్యసమాజం తలదించుకునేలా స్త్రీల పట్ల ఆగౌరవంగా మాట్లాడడం విజ్ఞతకు పిచ్చి నిదర్శనం అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రతి మహిళ, తల్లిని గౌరవించే ప్రతి ఒక్కరు ముఖ్యంగా ప్రతి బీసీ బిడ్డ నిన్ను ఓడించడమే లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో మండల బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలి

**-ప్రధానోపాధ్యాయుడు ఎన్.శ్రీహరి**




**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రధానోపాధ్యాయుడు ఎన్.శ్రీహరి తెలిపారు. మంగళవారం మండలంలోని సాతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ మేరకు ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నతంగా ఎదిగి ఉన్నత స్థాయిలో జీవించాలన్నారు. కాగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తాజామాజీ సర్పంచ్ సుమలత రాజేష్, ఎంపిటిసి గున్నాల శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మెన్ వడ్డే లత, విడిసి చైర్మెన్ పోతర్ల ప్రవీణ్, గ్రామనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షల నేపథ్యంలో పరీక్ష ప్యాడ్‌లను యువనేత గొల్గొండ ప్రవీణ్‌కుమార్ మంగళవారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వనతడుపుల రమణాచారి, పిట్ల సాయిరాం, మహేష్‌రెడ్డి, రెబ్బస్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా వెంకట నర్సింగరావు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



మెట్‌పల్లి బిసి సంక్షేమ సంఘం కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా బాస వెంకట నర్సింగరావు, మెట్‌పల్లి డివిజన్ అధికార ప్రతినిధిగా జిందం ప్రతాప్, ఇబ్రహీంపట్నం మండలా ఉపాధ్యక్షుడిగా కల్లెడ సత్యనారాయణలు మంగళవారం నియమకమయ్యారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజల శ్రీనివాస్‌గౌడ్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాండభేరి నరేష్ ఆదేశాల మేరకు జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్లు నియమక పత్రంను అందజేశారు. ఈ మేరకు నూతనంగా నియమకమైన వారు మాట్లాడుతూ తమ నియమకానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడికి, జిల్లా అధ్యక్షుడికి, జిల్లా వర్కింగ్ అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి నాయకులు బొమ్మల శంకర్, మాచర్ల సదానందం, తుమ్మనపల్లి రాజు, అంగరి శేఖర్, బండి నాగరాజు, గంగోని సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన యువకులు

**చందుర్తి, ప్రభాతవార్త:**
చందుర్తి మండల కేంద్రానికి చెందిన యువకులు మద్యం మత్తులో పోలీసులపై దురుసుగా ప్రవర్తించారు. సోమవారం రాత్రి చందుర్తి మండల కేంద్రంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందిపై మద్యం మత్తులో ఉన్న యువకులు దురుసుగా ప్రవర్తించినట్లు తెలిసింది. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న యువకుల వద్దకు పోలీసులు వెళ్లడంతో పోలీసులను దూషించినట్లు తెలిసింది. ఈ విషయమై చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్‌ను వివరణ కోరగా, పోలీసుల పట్ల దురుసుగా వ్యవహరించిన తీరు తమ దృష్టికి రాలేదని అన్నారు.

## ఆర్‌టిఐ, హ్యుమన్ రైట్స్ మండల లీగల్ అడ్వైజర్‌గా గుడ్ల దినేష్



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**
ముస్తాబాద్ మండలం ఆర్‌టిఐ, హ్యుమన్ రైట్స్ ముస్తాబాద్ మండల లీగల్ అడ్వైజర్‌గా గుడ్ల దినేష్ నియామకం అయినట్లు రాష్ట్ర చైల్డ్ అండ్ ఉమెన్ ప్రొటక్షన్ మెంబర్ కుసుమ కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గుడ్ల దినేష్ మాట్లాడుతూ ముస్తాబాద్ మండల ప్రజలందరికీ అందుబాటులో ఉండి చట్టాలపైన అవగాహన కల్పిస్తూ బాధితుల పక్షాన పోరాటం చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన మండల అధ్యక్షులు మెంగాని రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## భూతగాదాల నేపథ్యంలో పరస్పర దాడులు

**చందుర్తి, ప్రభాతవార్త.**
చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో భూ తగాదాల నేపథ్యంలో మంగళవారం ఒకరిపై ఒకరు దాడి చేసుకొని ఆసుపత్రి పాలయ్యారు. గ్రామస్తుల కథనం ప్రకారం బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన అంజయ్య, లచ్చయ్య అనే ఇద్దరు వ్యక్తులు బండపల్లి గ్రామంలో వ్యవసాయ భూములు కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తున్నారు. అంజయ్య వ్యవసాయ క్షేత్రంలో బోరు వేస్తుండగా, హద్దుల విషయంలో ఇరువురి మధ్య గొడవలు జరగడంతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోగా, గాయాలు కావడంతో చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇద్దరిని వైద్యం కోసం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై విచారణ నిర్వహించి, బాధ్యులపై కేసు నమోదు చేస్తామని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## ఈ నెల 29న ఇప్పలపల్లిలో సివిల్ రైట్స్ డే

**ముత్తారం, ప్రభాతవార్త.**
ఈ నెల 29న ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతరాని తనం నిర్మూలన, ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారం నివారణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ప్రతి నెల చివరి తేదీన పౌర హక్కుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, అందరూ మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఆయన సూచించారు.

## మానకొండూర్‌లో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం



**మానకొండూర్, ప్రభాతవార్త :**
రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీంద్రచారి ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్,వరంగల్ ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టి బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై మాట్లాడే అర్హత బండి సంజయ్‌కి లేదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బండి సంజయ్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు చలిగంటి సంపత్, గసిగంటి సంపత్, రామిడి తిరుమల్‌రెడ్డి, మర్రి ఓదెలు, వాల అంజిత్‌రావు, ఎర్ల శ్రీధర్, కొండ్ర సురేష్, మల్లికార్జున్, తాళ్లపల్లి సంపత్, మండల బకారెడ్డి, గుడాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి బండి సంజయ్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**వీణవంక, ప్రభాత వార్త:**
కోహెడ మండలంలో సోమవారం ప్రారంభమైన ప్రజాహిత యాత్రలో కరీంనగర్ ఎంపి బండి సంజయ్ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు అతని పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వీణవంక మండల కాంగ్రెస్ నాయకులు ఎండి. సాహెబ్ హుస్సేన్, మాజీ డైరెక్టర్ కొండాల్ రెడ్డి, గంగాడి రాజిరెడ్డి, మధుకర్ రెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, పైడి కుమార్, సంపత్ లు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## ప్రభుత్వ భూమి కబ్జాయత్నం పై ఫిర్యాదు

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం బలవంతపూర్ గ్రామ శివారులోని శివాలయం సమీపంలో గల ప్రభుత్వ భూమిని ఆక్రమణకు పాల్పడుతున్నారని, బలవంతపూర్ ఎంపిటిసి సంఘని రవి తెలిపారు. సదరు భూమిలో పథకం ప్రకారం కబ్జాకు పాల్పడుతున్నారని, మంగళవారం భూమి చదును చేసే పనులు చేపట్టారని, దీనిపై రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ఆక్రమణకు గురికాకుండా ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయన కోరారు. కాగా ఈ విషయమై మల్యాల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతిని వివరణ కోరగా ప్రభుత్వ ఆస్తిని కబ్జాకు గురి చేస్తే ఊరుకునేది లేదని, వారికి హెచ్చరికలు చేశామని, అక్రమనలు జరగకుండా చూస్తామని అన్నారు.

## కరాటే విద్యార్థులకు మోడల్స్ అందజేత

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**




మండలంలోని మొగిలిపేట గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో కరాటే విద్య శిక్షణ పొంది ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు యువనేత గొల్గొండ ప్రవీణ్‌కుమార్ మంగళవారం మోడల్స్ అందజేసి ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ప్రవీణ్‌కుమార్, వంశీ నాయుడు, అధ్యాపక బృందం వనతడుపుల రమణాచారి, పిట్ల సాయిరాం, మిట్టపల్లి మహేష్‌రెడ్డి, రెబ్బస్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.




## ఎంపి బండి సంజయ్ పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎంపి బండి సంజయ్ పై మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఫిర్యాదు చేశారు. బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతికి కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అతని మాతృమూర్తి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ మంత్రి కుటుంబానికి, మంత్రికి క్షమాపణ చెప్పాలని భేషరతుగా కోరుతున్నామని అన్నారు. మతాలు, కులాలు రెచ్చగొట్టే నీవు కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఊరుకోమని, పిచ్చి మాటలు మాట్లాడుతున్నావనే నిన్ను అధ్యక్ష పదవి నుండి తీసివేశారన్నారు. క్షమాపణ చెప్పకపోతే రాబోయే రోజుల్లో తల్లులంతా గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రంగు వెంకటేష్, నాయకులు చిలుక ప్రభాకర్, బత్తిని ఎల్లాగౌడ్, జాగిరి సురేష్, వేణు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ సిద్ధోగం వేడుకల్లో చల్మెడ



వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

జయవరం గ్రామంలో ఎల్లమ్మ సిద్ధోగం వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మినరసింహ రావు హజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, వేములవాడ కౌన్సిలర్ నిమ్మిశెట్టి విజయ్, నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, పోతు అనిల్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ కిట్టు అందజేసిన కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు



వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, ఎస్సి సెల్ అధ్యక్షులు రొండి రాజు చేతుల మీదుగా నాగయ్యపల్లె గ్రామ యువతకు వాలీబాల్ కిట్టు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలతో పాటు చదువులో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల మేజర్ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా వాణి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మేజర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా జిల్లా వ్యవసాయ అధికారి బి. వాణి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇంత వరకు ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా వ్యవసాయ అధికారి పాక సురేష్ కుమార్ బదిలీ కాగా ఆయన స్థానంలో వచ్చిన వాణి మల్యాల పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా కొనసాగనున్నారు. కాగా జిల్లా వ్యవసాయ అధికారి వాణి కి మల్యాల ఎంపిటిసి ఆగంతం రవళి భర్త వంశీధర్ తో పాటు మల్యాల పంచాయతీ కార్యదర్శి సంగెం శ్రీకాంత్, పంచాయతీ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.



## ఎంపీ బండి సంజయ్‌పై ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు




ముస్తాబాద్, ప్రభాతవార్త:

ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ బండి సంజయ్‌పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ మతం పేరు, సెంటిమెంట్ వాడుకొని గెలిచిన మీరు గడిచిన ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గానికి కొత్తగా చేసిందేమిటని ప్రశ్నించారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా గతంలో పని చేస్తున్న ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎంతో కష్టపడి ఎన్నో మౌళిక వసతులు, టెక్స్‌టైల్ పార్కులు తెచ్చి పార్లమెంట్‌లో తెలంగాణ కోసం కోట్లాడి పెప్పర్ స్ప్రే దాడిని సైతం తట్టుకొని తెలంగాణ బిల్లు పాస్ అయ్యేలా చూసిన ఘనడు మంత్రి పొన్నం ప్రభాకర్ అని, అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఎంపీ బండి సంజయ్ సంస్కారహీనుడు అయ్యాడని అన్నారు. మంత్రి పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆయనకోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కిషన్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు, మాజీ జడ్పిటిసి యాదగిరి గౌడ్, ఫ్యాక్స్ డైరెక్టర్ కొండల్ రెడ్డి, ఎస్సీ సెల్, బిసి సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు, ప్రశాంత్, నాయకులు బాలయ్య, గాంత రాజు, దునుకుల కొండయ్య, కొప్పు రమేష్, తాడేపు కొంరయ్య, రంజాన్ నరేష్, వెలుముల రాంరెడ్డి, ఉచ్చిడి బాల్ రెడ్డి, మాదాసు అనిల్, బాలరాజు, పోతారం నవీన్, గౌడ్, పోతారం వంశీ గౌడ్, కరుణాకర్, బాలసాని శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

## నేడు సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక నేడు ఉదయం 11గంటలకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ మధుమోహన్ తెలిపారు. ముత్యం సునీతపై ఫిబ్రవరి 3న ఆర్డీఓ సమక్షంలో సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో అవిశ్వాసంపై ఏర్పాటు చేసిన సమావేశంలో అవిశ్వాసం నెగ్గింది. కౌన్సెలర్లు జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాసంపై తీర్మాణం చేసి అందించగా, కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఆర్డీఓ మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయగా, 12 మంది కౌన్సెలర్లు ముత్యం సునీతపై అవిశ్వాసానికి చేతులు లేపగా, చైర్ పర్సన్ ముత్యం సునీత పదవీని కొల్పోయింది. మున్సిపల్ చైర్ పర్సన్‌గా గాజుల లక్ష్మి రాజమల్లు కౌన్సెలర్ల మద్ధతుతో ఎన్నిక కానున్నారు.

## స్పోర్ట్స్ పాఠశాలలో5వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

స్పోర్ట్సస పాఠశాలలో 5వ తరగతి ప్రవేశం కోసం ఆసక్తి గల గిరిజన బాల, బాలికలు తమ దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కరీంనగర్ కార్యాలయంలో సమర్పించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పి.నతానియల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆసక్తి గల గిరిజన బాల, బాలికలు తమ దరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కరీంనగర్ కార్యాలయం పని వేళల్లో సమర్పించాలని, విద్యార్థుల వయస్సు 2024 ఆగస్టు 31 నాటికి 9 నుంచి 11 సంవత్సరాల లోపు ఉండాలని, జిల్లా స్థాయి కమిటీ ద్వారా దేహ దారుఢ్య పరీక్షల అనంతరం ఎంపిక చేయబడుతుందని, కరీంనగర్ జిలట్లాలో మార్చి 4 నుంచి 6 వరకు ఎంపిక ప్రక్రియ ఉంటుందని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9059175379ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## జడ్‌పిహెచ్ఎస్ అనుపురం పాఠశాల విద్యార్థులకు మోటివేషనల్ క్లాసులు




వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

జడ్‌పిహెచ్ఎస్ అనుపురం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహణ పై మోటివేషన్ క్లాస్ లైన్స్ క్లబ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో క్లబ్ సెక్రటరీ మానవాడ శంకర్ ఆధ్వర్యంలో ఈ మోటివేషన్ క్లాస్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గర్దాస్ విట్టల్ నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మానసిక ఒత్తిడి భయం పోగొట్టడం ప్రణాళిక చదువు సమతుల ఆహారం, యోగ, సమయ నిర్వహణ, వ్యక్తిత్వ వికాస నిపుణులు రచయిత కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి పిల్లలకు శిక్షణ ఇచ్చారు. ఉదయాన్నే నిద్ర లేపడం, బలవర్ధక ఆహారం తీసుకోవడం, ప్రణాళిక బద్ధంగా చదవడం, చదివింది రాయడం, సమయానుకూలంగా నిద్రపోవడం, తాజా ఆకుకూరలు, కూరగాయాలు తినడం, ఒత్తిడిని జయించడం, భయం పోగొట్టుకోవడం పై విద్యార్థులకు అవగాహన చేయించారు. ఈ కార్యక్రమంలో అనుపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. విట్టల్, రుద్రవరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి లత, అనుపురం, రుద్రవరం పాఠశాల ఉపాధ్యాయులు కవిత, దేవేందర్, పద్మ, లక్ష్మి, రజిత, లక్ష్మీ నారాయణ, రామ్ గోపాల్, తిరుపతి, సంతోష్, రిటైర్డ్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ కెమెస్ట్రీ లెక్చరర్ తిరుపతి రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగ సామాజిక వర్గానికి రాబోయే లోక్ సభ ఎన్నికల్లో మూడు టిక్కెట్లు ఇవ్వాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మాదిగ సామాజిక వర్గానికి రాబోయే లోక్ సభ ఎన్నికల్లో మూడు టిక్కెట్లు ఇవ్వాలని ఎంఆర్‌పిఎస్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి కొండ్ర శంకర్ మాదిగ డిమాండ్ చేశారు.

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కొండ్ర శంకర్ మాదిగ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో పార్లమెంట్ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.

సమావేశానికి రాష్ట్ర కో కమిటీ సభ్యులు బెక్కం రాజారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి కొండ్ర శంకర్ మాదిగ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో మూడు ఎస్సీ స్థానాల్లో ధర్మపురి లక్ష్మణ్ కుమార్ మాదిగ, బెల్లంపల్లి, చెన్నూరులో రెండు ఒకే కుటుంబానికి ఎస్సీ మాల కులానికి చెందిన ఇద్దరు అన్న తమ్ముడు ఉన్నారని, కాబట్టి రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్, బిజెపి, బిఎస్‌పి, బిఆర్ఎస్ పార్టీలో సమాలోచన చేసి, సమన్యాయం జరగాలంటే పెద్దపల్లి ఎపీ టికెట్ మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఇన్‌ఛార్జి రేగుల స్వామి మాదిగ, మంథని ఇన్‌ఛార్జి రేణికుంట్ల కొమురయ్య మాదిగ, మంచిర్యాల ఇన్‌ఛార్జి లింగంపల్లి వెంకటేష్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి సంజీవ్ మాదిగ, ధర్మపురి ఇన్‌ఛార్జి చిలుముల నర్సయ్య మాదిగ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులు తగురం సత్యం తదితరులున్నారు.



## ప్రతిష్టాత్మకంగా పౌరహక్కులు దినోత్సవం పకడ్బందీగా నిర్వహించాలి

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జూలపల్లి మండల అధ్యక్షులు మామిడిపల్లి చంద్రశేఖర్



జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పౌర హక్కుల దినోత్సవం ను జూలపల్లి మండలంలో అధికారులు అందరూ పాల్గొనాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జూలపల్లి తహసీల్దార్ బషీరుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఫిబ్రవరి 29న పౌరహక్కుల దినంను,తూతూ మంత్రంగా నిర్వహించకుండా తహసీల్దార్, ఎస్సై ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొనాలని,జిల్లా కలెక్టర్ ఆదేశాలకు విరుద్ధంగా కిందిస్థాయి సిబ్బందిని సివిల్ రైట్స్ డేకు పంపించడం వల్ల దళితుల సమస్యలు అపరిష్కృతంగా ఉంటున్నాయని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శులు మానుమాండ్ల శ్రీనివాస్,సిపెల్లి గోపాలకృష్ణ వినతి పత్రంలో ఇచ్చిన లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీల సాధకబాధకాలు,అణగారిన వర్గాల ప్రజలు గ్రామాల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించే దిశగా,నిర్వహించే పౌరహక్కుల దినం ను నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రధానంగా కులపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అన్ని కులాలను సమన్వయం చేసేందుకు సివిల్ రైట్స్ డేను ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందన్నారు. గ్రామాలలో దళితుల మౌలిక సమస్యలను పరిష్కరించే విధంగా నిర్వహించాలన్నారు. సివిల్ రైట్స్ డే లో మండలానికి సంబంధించిన అందరు ప్రభుత్వ అధికారులు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోటే సంజీవ్, వడ్లూరి చంద్రమౌళి,సందేవేని మహేష్, సంపత్, ధర్మయ్య, రాజు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## మంథని వార్త

## నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం






మంథని - ప్రభాతవార్త:

ఇంటర్ ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. దీనిలో భాగంగా మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాల, బాలుర కళాశాలలో పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్ష కేంద్రాల్లో స్థానిక ప్రభుత్వ బాలికల, బాలుర, గిరిజన, సాంఘీక సంక్షేమ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. బుధవారం జరుగనున్న ప్రథమ సంవత్సరం పరీక్షలో బాలికల కళాశాలలో 201మంది విద్యార్థులు బాలుర కళాశాలలో 176మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9గంటల నుండి ప్రారంభమైయ్యే పరీక్షలకు ఒక్కనిముషం ఆలస్యమైన అనుమతి లేదని విద్యార్థులు 30 నిముషాల ముందుగానే పరీక్షకేంద్రాలకు చేరుకోవాలని బాలికల కళాశాల ఛీఫ్ సూపరిండెంట్ సయ్యద్ సలీం తెలిపారు.

## పేదలకు అండగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడుమండలం,శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే విజయరమణారావు నివాసంలో ఓదెల మండలం,ఇందుర్తి గ్రామానికి చెందిన తుమ్మ సదానందం అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా 2,00,000 (రెండు లక్షల రూపాయలు) ఎల్ఓసీ(ఎన్ఐఎంఎస్),ఓదెల మండలం,గూడెం గ్రామానికి చెందిన బేతి రవీందర్‌కి సీఎంఆర్ఎఫ్ ద్వారా 1,00,000 (ఒక లక్ష రూపాయలు),ఎల్ఓసీ(ఎన్ఐఎంఎస్) ఆరోగ్య ఖర్చుల నిమిత్తం వారి వారి కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ చెక్కులను అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



## 29న జరిగే సివిల్ రైట్స్ డేకు రావాలంటూ ఆహ్వానం పంపిన తహశీల్దార్లు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రతిష్టాత్మకంగా సివిల్ రైట్స్ డే నిర్వహించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని 14 మండలాలలో తహశీల్దార్‌లకు ఇచ్చిన వినతి పత్రాలకు జిల్లా అధికారులు స్పందించారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బొంకూరి మధు, మాజీ జడ్పిటిసి లంక సదయ్య పేర్కొన్నారు. 29న జరిగే సివిల్ రైట్స్ డేకు రావాలంటూ తహశీల్దార్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు ఆహ్వానం పంపినట్లు తెలిపారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తహశీల్దార్లకు ఇచ్చిన వినతి ఫలించిందని వారు పేర్కొన్నారు. ఈ నెల 29న ఉదయం 14మండలాలలో సివిల్ రైట్స్ డేను నిర్వహించనున్నారని, మండల స్థాయి అధికారులు తహశీల్దార్, సంబంధిత ఎస్ఐ, ఎంపిడిఓలతోపాటు ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సివిల్ రైట్స్ డేలో పాల్గొని ఆయా గ్రామాలోల దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను వినతి పత్రం రూపంలో తీసుకుంటారని, సివిల్ రైట్స్ డే నిర్వహించే గ్రామాలకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వెళ్ళి, ఆగ్రామంలో దళితులకు మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీలు, కరెంట్, పెన్షన్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్‌లకు సంబంధించిన పారితోషికం, గ్రామాలలో దళితులకు సంబంధించిన భూ వివాదం, భూమి పంచాయతీ ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి వినతి పత్రం ఇవ్వాలని, వారి నుంచి మీరు కూడా ఇస్తున్నట్లు ఫోటో దిగాలని, పత్రికలకు ఇవ్వాలని, గ్రామీణ ప్రాంతాల్లో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వారికి చేయూతనివ్వాలని అన్నారు. అదేవిధంగా గ్రామాలకు వెళ్ళి ఆ గ్రామంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్ని సన్మానించిన సింగిల్‌విండో చైర్మన్



మంథని - ప్రభాతవార్త

మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాన్ని మంగళవారం మొదటిసారిగా సందర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్‌ను సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ సహకార సంఘం ద్వార రైతులకు అందిస్తున్న వివిధ సేవాకార్యాక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో మంథని సహకార సంఘాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా కార్యదర్శి కుడుదుల వెంకన్న, నాయకులు పర్వవేన మోహన్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు, కాసిపేట బాపు, పానగంటి రమేష్, సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులను కలిసిన టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఓసిపి 3 కార్మిక సోదరులను రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రచారంలో భాగంగా టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాం సమావేశం అయ్యారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను పోటీలో ఉన్నానని, తనకు మద్దతుగా నిలవాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. దేశంలోని ప్రజలు ప్రభుత్వ మార్పు కోరుకుంటారని, బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రుణ మాఫీ చేస్తూ పేదలకు చెందాల్సిన సొమ్మును కార్పొరేట్ సంస్థలకు అప్పన్నంగా కట్టబెడుతున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక హక్కులు అమలు జరుగుతాయని అన్నారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి సీనియర్ నాయకులు వాసంశెట్టి మార్కండేయ, ప్రాజెక్ట్ సెక్రటరీ సిహెచ్.ప్రసాద్, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ లింగమూర్తి, జి.సదయ్య, ఇస్మాయిల్, బంగారు స్వామి, ఎ.రవీందర్ రెడ్డి, కొంగ రవీందర్, శ్రీనివాస్ తదితరులున్నారు.



## ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి




చందుర్తి, ప్రభాతవార్త:

బుధవారం నుంచి జరిగే ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం మంగళవారం తెలిపారు. ఈ నెల 28వ తేదీ నుంచి మార్చి 14 వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పరీక్షల్లో ఇంటర్‌మొదటి సంవత్సరం నుంచి 81 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 107 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు సమయ పాలన పాటిస్తూ ఎనిమిది గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ యంత్రాలను వెంట తీసుకు రావద్దని అన్నారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. పరీక్షల డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా ప్రవీణ్ కుమార్ విధులను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## నేటి నుండి ఇంటర్ పరీక్షలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

నేటి నుండి జరిగే ఇంటర్ పరీక్షలకు 180 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరుగుతాయని విద్యార్థులు హాల్ టికెట్లు తీసుకురావాలని ఆయన తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండలంలోని చేదెళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర మంగళవారం నాలుగో రోజుకు చేరాయి. ఉత్సవాలలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కుబడులు చెల్లించి అదేవిధంగా తెలుగు రాష్ట్రాల కబడ్డీ క్రీడలు రెండవ రోజు కొనసాగుతున్నాయి. ఈ క్రీడలు క్రీడాకారులకు దేహ దారుఢ్యం మానసిక కోల్లాసం పెంపొందిస్తాయని ఆలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి అన్నారు. చెట్ల ముకుందాపురం గ్రామంలో విగ్రహాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి,పిఏసియస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి,మాజీ సర్పంచ్లు పరెడ్డి సీతారాం రెడ్డి,రాయిరాల శోభారాణి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యడ్ల వెంకటరెడ్డి,పిఏసియస్ మాజీ వైస్ చైర్మన్ వరికల్లు శ్రీనివాస్, ఆలయ కమిటీ



వైస్ చైర్మన్ దేశగాని రాజీవ్ గాంధీ, కోశాధికారి జాల సైదులు, కార్యదర్శులు గొట్టిపర్తి గోవిందు, కొండమీది పిచ్చయ్య, నాయకులు బిజిగా గోపి, కీర్తి వెంకటరావు, జూలకంటి రాజశేఖర్ రెడ్డి, దొంతగాని రాంబాబు, జూలకంటి శ్రీనివాస్ రెడ్డి, మద్దె అంజిబాబు, వెన్న సైదిరెడ్డి, గొట్టిపర్తి గోపయ్య, వందుల నాగరాజు, గొల్ల గోపుల గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నల్లబోలు బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదానం

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండల పరిధిలోని చేదెళ్ళ గ్రామంలో శ్రీ లక్ష్మీతిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర ఉత్సవాల సందర్భంగా మంగళవారం నల్లబోలు చంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. జాతరకు విచ్చేసిన భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని తెలిపారు.అన్నిదానాలా కన్నా అన్నదానం గొప్పదని తెలిపారు. ఈకార్యక్రమంలో నల్లబోలు వెంకట రెడ్డి,స ధాకర్‌రెడ్డి,రా ఘవరెడ్డి,ప్రకాష్‌రె



డ్డి,లక్ష్మారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి,లింగారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కీర్తి వెంకట్రావు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆర్యవైశ్యుల ప్రత్యేక పూజలు

రాజాపేట, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :

రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం కైలాసపురం కాచారంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వరంయలో నాగుల పంచమి, బోనాల పండుగ, శ్రీ లక్ష్మీనారయణ స్వామి వారి కళ్యాణోత్సవం, శ్రీ గౌరీ రేణుక వాసవి మాతలకు లక్ష పుష్పార్చన కార్యక్రమాలను ఆలయ వార్షికోత్సవం, ట్రస్ట్ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించగా ముగింపు కార్యక్రమంలో రాజాపేట మండల ఆర్యవైశ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయ అర్చక స్వాములు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆశీర్వదించి అమ్మవారి చిత్రపటంతో శాలువాతో సత్కరించారు. అనంతరం సామూహిక భోజనా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఏటా ఆలయ వార్షికోత్సవం కార్యక్రమాన్ని తప్పకుండా హాజరై అమ్మవారి దర్శనం చేసుకొని ఉన్నట్లు, అప్పటినుండి తమకు మంచి కలగడంతో, ఆరోగ్యంగా ఉండడంతో ఆలయ దర్శనానికి వస్తున్నట్లు రాజాపేట మండల ఆర్యవైశ్యులు చెప్పారు. మహిమ గల కైలాసపురం కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనంతో, ఆలయ అర్చకులు



వంగపల్లి అంజయ్య స్వామి ఆశీర్వచనం తమకెంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి, రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం కోశాధికారి గంగిశెట్టి రాజు, ఇమ్మడి శ్రీనివాసులు, చెట్లపల్లి శ్రీధర్, బుడుమ సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, ఉప్పల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాతలు నాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు

### -అన్ని వర్గాల నుండి సోషల్ మీడియాలో అభినందనలు

రాజాపేట, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :

రాజాపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1969-70 విద్యా సంవత్సరం విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి మరోసారి ఆశీర్వాదం తీసుకొని తోటి స్నేహితులంతా కలిసి ఆనందంగా గడపడం పట్ల పలువురు ఆశ్చర్యం ఆనందం వ్యక్తం చూస్తూ స్ఫూర్తి ప్రదాతలుగా అభివర్ణించారు. మంగళవారం 1969-70 విద్యాసంవత్సరం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం సోమవారం వార్త దినపత్రికలో ప్రచురితం అయినా వార్తను చదివి తమ అభిప్రాయాన్ని సోషల్ మీడియా ద్వారా, నేరుగా తెలియజేశారు. 54 సంవత్సరాల తర్వాత విద్య నేర్చుకున్న పాఠశాలలో కలిసి తమ అనుభూతులు పంచుకోవడం విద్య నేర్పిన గురువులతో ఆశీర్వాదం పొంది సత్కరించి తమ గురుభక్తిని చాటుకోవడం, మరణించిన తోటి స్నేహితులు, గురువులకు సంతాపం తెలపడం, సామూహికంగా భోజనాలు చేయడం, 54 సంవత్సరాల జీవన విధానం తోటి వారితో




పంచుకోవడం అనేక మందికి ఆదర్శంగా ఉందన్నారు. రాజాపేట బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, మాజీ సర్పంచి సోమసాని రాజమల్లయ్య, తొలి మలి విడత ఉద్యమకారుడు పుల్లంగారి సిద్ధయ్య, రిటైర్డ్ క్రాఫ్ట్ టీచర్ ప్రభాకర్ చారి, డాక్టర్ భోగ జ్ఞానేందర్, జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ ఇలా నాలుగు తరాలకు చెందిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కార్యక్రమాన్ని కనులారా చూడాలని సమావేశంకు హాజరై ప్రశంసించారు. కార్యక్రమ విజయవంతానికి పూర్తిస్థాయి విద్యార్థులు, గురువులు హాజరయ్యేందుకు ఎంతో శ్రమించిన పూర్వ విద్యార్థులలో ఒకరైన రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్‌ను తోటి స్నేహితులు, గురువులు, ఇతరులు అభినందించారు.

## సాగర్ ప్రాజెక్ట్ నుండి నీరు విడుదల చేయాలి

### - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శేఖర్‌రావు



నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

సాగర్ ఎడమ కాలువకు సాగు, త్రాగునీరు వెంటనే విడుదల చేయాలని సిపిఎం పార్టీ జిలా కార్యదర్శివర్గ సభ్యులు శేఖర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం నేరేడుచర్లలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన పట్టణ కమిటీ ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో సుమారు 1,50,000ఎకరాలభూమి వరినాట్లు వేశారని, అవి బోర్లు, బావుల ద్వారా రైతులు నాటువేయడం జరిగిందని ప్రస్తుత తరుణంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు, బావులుఎండిపోయాయని తీరా పంట చేతికి వచ్చే దశలో పొలాలు ఎండిపోతున్నాయని ప్రభుత్వం రైతన్నల మీద కనికరం చూపి వెంటనే సాగర్ ఎడమ కాలువకు 15రోజుల పాటు నీరు వదిలి ఎండిపోతున్న పంటపొలాలను కాపాడి రైతులను ఆదుకోవాలన్నారు. పరిస్థితి ఇట్లాగే కొనసాగితే రానున్న కాలంలో తాగునీటి ఎద్దడి వచ్చిప్రజలకు, పశువులకు తాగునీరు దొరికే పరిస్థితి ఉండదన్నారు. సాగర్ ఎడమకాలువ 15 రోజులు వదిలితే భూగర్భ జలాలను కాపాడుకోవచ్చని కనీసం తాగునీటి ఎద్దడి లేకుండా చూడవచ్చన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, కందగట్ల అనంత ప్రకాష్, ఎడ్ల సైదులు, కుంకు తిరుపతయ్య, మొగిలిచర్ల రుద్రమ్మ, నీలా రామ్మూర్తి, శీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా వేషధారణలతో ఆనందోత్సాహాలతో పాల్గొని అలరించారు. హెచ్ఎంగా ఎం.శ్రీరామ్, డీఈవోగా ఎం.శివ, ఎంఈవోగా టి.విష్ణు, జాయింట్ కలెక్టర్‌గా రామ్‌చరణ్ తేజ, దీక్ష, వి.వర్షిత, సిర తదితరులు ఉపాధ్యాయుల పాత్రలలో ఉల్లాసంగా బోధించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ప్రధానోపాధ్యాయులు ఒగ్గు రమేష్, ఉపాధ్యాయులు కె.అన్నపూర్ణ, బి.విజయ, ఎం.భూదేవి, ఫాతిమ, శ్రీను పాల్గొన్నారు.

## వైభవంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులందరికీ కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యంపై ఒప్పందం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** హైదరాబాద్ సెక్రటేరియట్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మధ్య బ్యాంక్‌లో శాలరీ అకౌంట్ ఉన్న సింగరేణి కార్మికులందరికీ కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యంపై ఒప్పందం జరిగింది. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని దేశంలో మరెక్కడా లేని విధంగా ఈ పథకాన్ని సింగరేణిలో మొట్టమొదటిసారిగా అమలు జరుపుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ సింగరేణిలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు, కొత్త ఉద్యోగాలు కల్పిస్తామని, కోటి రూపాయల ఇన్సూరెన్స్ పథకం ఒక చారిత్రాత్మక సంఘటన అని పేర్కొన్నారు. ఒప్పంద పత్రాలపై సింగరేణి సంస్థ తరుపున చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి చీఫ్ జనరల్ మేనేజర్‌కె.భాస్కర రావు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తం కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, సీతక్క, కొండా సురేఖ, సింగరేణి ప్రాంతం నుంచి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తోపాటు 12 మంది ఎమ్మెల్యే లు పాల్గొన్నారు.

# నేర ఛేధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

**- నేరస్తులకు శిక్షణ పడే విధంగా చేసి, కన్వెన్షన్ రేట్ పెంచాలి**
**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పరిశోధనతో సమగ్ర విచారణ చేపట్టి నేరాల నియంత్రణ చేసి, చట్టపరంగా సమగ్ర సాక్ష్యాధారాలతో నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని అధికారులకు పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని డిసిపిలు, ఎసిపిలు, సిఐలు, పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ అధికారులతో కమిషనరేట్‌లో యుఐ కేసులు, గ్రేవ్ యుఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ యుఐ కేసులు, విమెన్ ఎగైనెస్ట్ కేసులు, పొక్సో కేసుల పరిష్కారం, ఎన్‌డిపిఎస్ యాక్ట్ కేసులు, ఎన్‌హెచ్‌ఆర్‌సి, ఎస్‌హెచ్‌ఆర్‌సి, మహిళా కమిషన్‌కు సంబంధించిన అప్పీలు పిటిషన్ పెండింగ్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలని అన్నారు. పొక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని న్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేయాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేయాలని, ద్వారా చట్ట పరిధిలో నిందితులకు కఠినమైన శిక్షలు పడేలా చూడాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై, ఫోరెన్సిక్ సైన్స్‌పై, శాస్త్రీయ ఆధారాలపై, కేసుపై సమగ్రమైన పూర్తి పట్టు సాధించి తర్వాత నేర పరిశోధనలు చేయాలని,ఇన్వెస్టిగేషన్లో అలసత్వం ప్రదర్శించకూడదని, పారదర్శకంగా విచారణ చేసి, నిందితులకు శిక్ష పడేలా చేయాలని, సమయానుకూలంగా విధులటు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, మంచిర్యాల ఎసిపి ఆర్.ప్రకాష్, జైపూర్ ఎసిపి ఎ.వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి ఎస్‌వి.రాఘవేంద్ర రావు, సిసిఎస్ ఎసిపి భోజరాజు, ట్రాఫిక్ ఎసిపి నరసింహులు, ఎఆర్ ఎసిపి సుందర్ రావు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



# విశ్వాసంతో పని చేస్తే మళ్లీ మనదే రాజ్యం

**- ప్రతి గ్రామంలో బిఆర్ఎస్‌కు బలమైన నాయకత్వం**
**- బిఆర్ఎస్ నియోజక వర్గ సమావేశంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్**



**వేములవాడ, ప్రభాతవార్త:** విశ్వాసంతో పని చేస్తే తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్ రాజ్యం వస్తుందని మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. వేములవాడలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి దేశపతి శ్రీనివాస్, వినోద్ కుమార్ హాజరై మాట్లాడారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి ప్రతి గ్రామంలో బలమైన నాయకత్వం ఉందని అన్నారు. శాసన సభ ఎన్నికల ఫలితాల తర్వాత ఓటమిపై 20 రోజుల పాటు అధ్యయనం చేశామన్నారు. 120 అంతస్తుల అంత ఎత్తుపైన ఉన్న తెలంగాణకు గోదావరి నీటిని తీసుకు వచ్చి కోటి ఎకరాలకు సాగునీరు ఇచ్చామని అన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి పని చేస్తే కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగురవేస్తామని అన్నారు. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్ష పార్టీగా బిఆర్ఎస్ ఉందని అన్నారు. బిఆర్ఎస్‌కు ఉన్న శక్తి కాంగ్రెస్, బిజెపికి లేదని తెలిపారు. కెసిఆర్ హయాంలో జిల్లాలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేశామని చెప్పారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ రైల్వే లైన్ మోడీతో శంకుస్థాపన చేయించానని అన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ, వేములవాడ రాజన్న ఆలయాన్ని కలుపుతూ రైల్వే లైన్ ఏర్పాటు చేశామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు 30 రకాల అనుమతుల కోసం ఢిల్లీలో ప్రతి కార్యాలయం తిరిగి అనుమతులు తీసుకొచ్చానని అన్నారు. 86 పిల్లర్లు ఉన్న కాళేశ్వరంలో రెండు పిల్లర్లు కుంగితే ఎందుకు రిపేర్ చేస్తలేరో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని అన్నారు. 5వేల క్యూసెక్కుల నీరు సముద్రంలో వృథాగా కలుస్తుందని అన్నారు. మార్చి 1న కాళేశ్వరంను పరిశీలించి, నిజాలను ప్రజలకు వివరిద్దామని అన్నారు. చిన్న చిన్న పొరపాట్లను సరిదిద్దుకొని పార్టీ నిర్మాణాన్ని కాపాడుకోవాలని అన్నారు. బిజెపి అభ్యర్థిగా గెలిచిన బండి సంజయ్ ప్రజల కోసం కాకుండా పార్టీ కోసం పని చేశారని విమర్శించారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని ఫోన్ చేసిన మాట్లాడుతానని ఒక సమాచారం పెట్టిన స్పందిస్తానని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత వచ్చే ప్రతి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపొంది విధంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే అవసరం మనకు లేదని, అదే పార్టీ నుంచి చీలిక వస్తుందని అన్నారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణకు రక్షణ కవచం గులాబీ జెండా అన్నారు. సమైక్యవాదం అనే పర్వతాన్ని ఎత్తిపడేసి ఆంధ్ర పార్టీలను, ఢిల్లీని గడగడలాడించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. రేవంత్ రెడ్డి ఎవరి శిష్యుడో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. ఆయనకు ఓనమాలు నేర్పిన చంద్రబాబు నాయుడుకే మూడు చెర్ల నీళ్లు తాగించిన ఘనత తెలంగాణ ప్రజలది అన్నారు. రేవంత్ రెడ్డికి కుర్చీని కాపాడుకోవడానికి సమయం సరిపోతుందని అన్నారు. మన కాకతీయుల సంస్కృతికి ప్రతిబింబమైన దాన్ని ప్రభుత్వ లోగోలో పెడితే అది రాజరిక వ్యవస్థ అని అంటున్న రేవంత్ రెడ్డికి ఏ మాత్రం పరిపాలన పరిజ్ఞానం ఉందో అర్థం చేసుకోవాలని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహా రావు, జడ్పి చైర్ పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బయో ఏషియా సదస్సులో ఆకట్టుకున్న
# మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగం





**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రాజధానిలో మంగళవారం నిర్వహించిన బయో ఏషియా 2024 సదస్సులో రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగం అందరిని ఆకట్టుకుంది. మంత్రి ప్రసంగంలో రాష్ట్రంలో పరిశ్రమల నిర్వాహణకు ప్రభుత్వ సహాకారం ప్రోత్సాహకాలు మొదలైన అంశాలపైన వివరంగా మాట్లాడటంతో ఏషియా దేశాల అథితులు ఆకర్షితులైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి ఇదే వేదికపైన నోబెల్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ గ్రేగ్ ఎల సెమెంజా ఈ యేదాది జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక కావటంతో అతనికి అవార్డు అందించారు. ఈ కార్యక్రమంలో ఏషియా దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాటు చేశామని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 16 వరకు జరుగనున్న ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. జిల్లాలో 5213 మంది ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 5891 మంది సెకండ్ ఇయర్ విద్యార్థులు మొత్తం 11,104 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరవుతారని, వీరి కోసం 24 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేశామని, వీటిలో 16 ప్రభుత్వ, 8 ప్రైవేట్ జూనియర్ కళాశాలలున్నాయని తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఇంటర్ పరీక్షలు జరుగుతాయని, ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతించమని, ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు నియమించామని, పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించడానికి ఒక ఫ్లయింగ్‌స్క్వాడ్, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్, జిల్లా పరీక్షల కమిటీ బృందం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులందరూ సకాలంలో అనగా 8గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకొని ప్రశాంతంగా పరీక్షల్ని రాయాలని పెద్దపల్లి ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వరి పంటలను
# పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం ముత్యంపేటలో మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి వాణి రైతులకు సంబంధించిన వారి క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా యాసంగిలో వారి మొక్కల సాంద్రత ఒక చదరపు మీటర్ 66 మొక్కలు ఉండేటట్లు చూసుకోవాలని, దీని వల్ల మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని, రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం వరినాట్లు 55 నుండి 60 రోజులు కావస్తుందని, ప్రతి రైతు తప్పనిసరిగా చిరు పొట్ట దశలో యూరియా, పోటాషియం కలిపి చల్లాలని, అలాగే ప్రతి రైతు కాండం తులసి పురుగు అగ్గితెగులు నివారణకు కార్బన్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలని సూచించారు. అంతేకాకుండా రైతులు ఫాం ఆయిల్ పంటల సాగు పై దృష్టి సారించాలని, పంట మార్పిడి చేస్తే అధిక లాభాలు పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కరుణ కుమార్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

